TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

శనివారం జనవరి 17, 2026 | సంపుటి :01 | సంచిక :03 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## కోనసీమలో వైభవంగా ప్రభల ఉత్సవం ప్రారంభం



అంబాజీపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగిస్తున్నారు. పేజి 2లో ▶

# తెలంగాణ అభివృద్ధి కోసం

## మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా: రేవంత్‌రెడ్డి



- నిధుల కేటాయింపు: పాలమూరు జిల్లాతో సమానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.
- విద్య మరియు పరిశ్రమలు: బాసర ట్రిపుల్ ఐటీని యూనివర్సిటీగా మారుస్తామని, అలాగే జిల్లాకు 'ఎయిర్ బస్ణ ప్రాజెక్టును తీసుకువస్తామని ప్రకటించారు.
- ఎయిర్‌పోర్టు నిర్మాణం: విమానాశ్రయం కోసం 10 వేల ఎకరాల భూమిని సేకరించాలని, దాని ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని తెలిపారు.
- సాగునీటి ప్రాజెక్టు: తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి, ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు.

నిర్మల్: పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

"నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు.

పేజి 2లో

## ధరణి, భూ భారతి

### కుంభకోణంలో 15 మంది అరెస్టు



వరంగల్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. "ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయి. పేజి 2లో

# ఎన్నికలప్పుడే కాదు..

## ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తాం: మంత్రి పొంగులేటి

- ప్రజల కోసం అండగా: ఎన్నికల సమయంలోనే కాకుండా, ప్రజలు ఎప్పుడు కష్టాల్లో ఉన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటన: ఈ నెల 18న (ఆదివారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు.
- అభివృద్ధి పనులు: పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారు.



2లో

## 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి..

### సాయంత్రం కీలక ప్రకటన: మంత్రి లోకేశ్



అమరావతి: గ్రీన్ ఎనర్జీలో ఏపీ గ్లోబల్ హబ్‌గా మారనుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కాకినాడ నుంచి జర్మనీ, సింగపూర్, జపాన్‌కు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 8 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. దీనిపై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కీలక ప్రకటన చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత,

- కుటుంబ సభ్యులతో కలసి గ్రామం సందర్శన
- వారి యోగక్షేమములు తెలుసుకుని కలసి భోజనం
- మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు



గిరిజన గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి పర్యటించిన మంత్రి అనిత అక్కడి వరితో కలసి ఆడిపాడారు. వారితో కలసి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియాడారు. పేజి 2లో ▶

## వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- బండ్లు కట్టి స్వామిని దర్శించుకున్న ప్రజలు
- పలువురు మంత్రులు రాక..భారీ బందోబస్తు ఏర్పాటు



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. పేజి 2లో ▶

# హైదరాబాద్ మెట్రో రెండో దశ..

- మెట్రో మొదటి దశ స్వాధీనం: మెట్రో మొదటి దశను LT సంస్థ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సూచించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.
- కేంద్రం స్పష్టత: మెట్రో మొదటి దశకు సంబంధించిన ఒప్పందాలు, లావాదేవీలు పూర్తయిన తర్వాతే రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.
- రెండో దశకు అంగీకారం: హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.



2లో

# సంపాదకీయం

## మృదుశక్తి మహిమను కోల్పోతున్నామా

ప్రపంచవ్యాప్తంగా మతాల మంచిచెడుల గురించి మాట్లాడటం ఇప్పుడు తగ్గిపోతోంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! మత భావాలను రెచ్చగొట్టి, వాటికి అనుగుణంగా జనసమీకరణలు చేసే రాజకీయాలు చాలా దేశాల్లో పెరుగుతున్నాయి. అవి ఎంతగా పెరుగుతుంటే అంతగా మతాల మంచిచెడులపై సద్విమర్శలూ, సద్వివేచనలూ తగ్గిపోతున్నాయి. మత ఆధారిత రాజకీయాల్లో ఏదో విధంగా ఎదుటి మతాలను దుమ్మెత్తిపోయటం, చిన్నబుచ్చటం, వాటిపై విద్వేషభావాలను పెంచటం, కొందరు చేసిన తప్పులకు ఆ మతాలను అనుసరించే వారందరూ బాధ్యులే అన్నట్లుగా వ్యవహరించటం సాధారణంగా కనపడుతుంది. అందుకే మతాల గొప్పలు, వారసత్వాల ఆసరాతో రాజకీయంగా బలాన్ని పెంచుకునేందుకు పావులను కదపటం వల్ల అన్నిచోట్లా బలి అవుతున్నదీ మూల్యాన్ని చెల్లిస్తున్నదీ సమిధలవుతున్నదీ సాధారణ పౌరులే. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కనపడే చిత్రం అదే. ప్రతిరోజూ హిందువులపై దాడులు, హత్యల వార్తలు వస్తూనే ఉన్నాయి. రాజ్యాన్ని ఇస్లామీకరిస్తామనీ, చట్టాలన్నిటినీ షరియా, హాదిత్‌లకు అనుగుణంగా మార్చేస్తామనీ చెప్పే జమాత్--ఇ--ఇస్లామీ లాంటి సంస్థలు బంగ్లాదేశ్‌లో అధికారం కోసం తహతహలాడుతున్నాయి. ప్రతి రాజకీయ సంక్షభాన్ని.. కొన్నిమెట్లు పైకెక్కేలా ఉపయోగించుకోవటంలో మతతత్వ సంస్థలు ఎప్పుడూ ముందుంటూనే ఉన్నాయి. జనాగ్రహ వెల్లువలో షేక్‌హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత మతతత్వ సంస్థల, పార్టీల రాజకీయ చురుకుదనం బాగా పెరిగింది. అచ్చమైన, స్వచ్ఛమైన ఇస్లామిక్ పాలన తీసుకొస్తామనే నినాదాలు తప్ప జనజీవితాలను గణనీయంగా మార్చే ఆర్థిక విధానాలు మతతత్వ సంస్థలకు సహజంగానే ఉండవు. వాటికి కావాల్సిందల్లా ఒక మతం ప్రజలను నిత్యం శత్రువులా పరిగణించే రాజకీయాలు మాత్రమే. అక్కడి హిందువులందరినీ భారత అనుకూలురుగా, ఏజెంట్లుగా, ఇస్లాం వ్యతిరేకులుగా ఆరోపణలూ చేస్తూ దాడులకు పాల్పడుతూ మతప్రాతిపదికన ప్రజల్లో బలాన్ని పెంచుకోవటం వాటికి అవసరం. అందుకోసం చేసే మూకదాడులూ, దేవాలయాల విధ్వంసాలూ వారి దృష్టిలో నేరచర్యలు కావు. మతంతో సంబంధంలేని పౌరహక్కులకు వాటి దృష్టిలో ఎటువంటి విలువా లేదు. మతాతీతంగా అందరికీ వర్తించే పౌరహక్కుల భావనకు ఆ సంస్థలు వ్యతిరేకం. వచ్చేనెలలో ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి మతతత్వ విద్వేషాలు మరింతగా రెచ్చగొడుతున్నారు. బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), నిన్నమొన్నటి వరకూ అధికారాన్ని చలాయించిన అవామీలీగ్ పార్టీ సమయానుకూలంగా మతతత్వ పార్టీలు, సంస్థల అండదండలను అందిపుచ్చుకున్నవే. ఈ రెండు ప్రధానపార్టీలు మతతత్వంతో అంటకాగకపోతే పరిస్థితి కాస్త భిన్నంగా ఉండేది. కానీ ఇప్పుడు దాన్ని వదులుకునే రీతిలో ఆ పార్టీల్లేవు. ప్రభుత్వానికీ, పాలనకూ ఇస్లాం విధానాలనే ఆలంబన చేసుకుంటామనీ రెండుపార్టీలూ ఎప్పుడో స్పష్టం చేశాయి.

బంగ్లాదేశ్ ఏర్పడిన తొలినాళ్లలో రూపొందిన రాజ్యాంగంలో లౌకికవాదాన్ని పాలనకు మూలస్తంభంగా పేర్కొన్నారు. మతం ఆధారంగా నడిచే పార్టీలనూ నిషేధించారు. సోషలిజాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగానూ పరిగణించారు. లౌకిక, సామ్యవాద పదాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించాలని డిమాండు చేసే వారికి ఈ సంగతి తెలియకపోవచ్చు. తెలిసినా అప్రియసత్యాలను ప్రస్తావించటం ఇష్టమూ ఉండకపోవచ్చు. మనకంటే ముందుగానే (1972లో) వాటిని బంగ్లాదేశ్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అధికారాన్ని పదిలం చేసుకోటానికి రాజకీయ కారణాలతో లౌకికవాదం నుంచి వైదొలగటమే బంగ్లాదేశ్‌లో ఇప్పుడు నెలకొన్న విద్వేష వాతావరణానికి ఒక ప్రధానకారణం. భారత్‌కు అనుకూలంగా వ్యవహరించినంత మాత్రాన అవామీలీగ్ లౌకికపార్టీ అయిపోదు. అవసరాన్ని బట్టి జమాత్--ఇ--ఇస్లామీతో జట్టుకట్టిన చరిత్ర ఆ పార్టీకి ఉంది. లౌకికవాదాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగా 1977లో మిలటరీ పాలకులు తొలగించారు. అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం, భక్తి ఉందనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. ఇక 1988లో ఇస్లాంని రాజ్యమతంగా అధికారికంగా ప్రకటించారు. షేక్ హసీనా 1996లో తొలిసారి అధికారంలోకి వచ్చినా వాటిని తీసివేయటానికి ప్రయత్నించలేదు. 2011లో భారీ మెజారిటీతో ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన తర్వాత లౌకికవాద పదాన్ని మళ్లీ రాజ్యాంగంలో చేర్చినా రాజ్యమతంగా ఇస్లాం అనేదాన్నీ, పీఠికలో ప్రవేశపెట్టిన అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం--భక్తి లాంటి వ్యక్తీకరణలను అలాగే ఉంచేశారు. 2014 మార్చి 23న షేక్‌హసీనా చేసిన కీలక ప్రకటనతో బంగ్లాదేశ్ లౌకికవాదం వైపు మొగ్గే అవకాశం దాదాపుగా ముగిసిపోయింది. మహమ్మద్ ప్రవక్త మదీనాలో చేసిన చివరి ప్రసంగం ఆధారంగానే బంగ్లాదేశ్ పాలన ఉంటుందనీ, ఖురాన్--సున్నత్‌లకు భిన్నంగా ఎలాంటి చట్టమూ దేశంలో రాదనీ హసీనా స్పష్టంచేశారు. లౌకికవాదాన్ని పాలనకు మౌలికసూత్రంగా పేర్కొంటూ రాజ్యాంగాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిన (1972 నవంబర్ 4) అవామీలీగ్ మతానికి రాజకీయంగా పెద్దపీటవేయటం బంగ్లాదేశ్‌కు చెడ్డమలుపుగానే చెప్పుకోవాలి. దాన్నుంచి వెనక్కివెళ్లే కొత్త రాజకీయాలు ఇప్పుడక్కడ కనుచూపు మేరలో కూడా లేవు. బంగ్లాదేశ్‌లో మూకదాడులు, మతప్రేరిత హత్యలు ఘోరమైనవి, హేయమైనవి, మానవతా దృక్పథనికి వ్యతిరేకమైనవి. అయినా వాటిని ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, లౌకికవాదానికి నిబద్ధమైన దేశంగా బలంగా ఖండించలేని నైతిక సందిగ్ధతలో భారత్ ఉండిపోతున్న పరిస్థితే కనపడుతుంది. హిందూ మతాభిమాన ఉద్వేగాలతో సామాజిక మాధ్యమాల్లో ఖండనలు తీవ్రంగానే వెలువడుతున్నాయి. కానీ విశ్వమానవ పౌరహక్కుల దృష్టితో చూస్తే అవి పరిమితమైనవి, పాక్షకమైనవి. మత ఆలోచనలకు అతీతంగా ఆధునిక నాగరికత అందించిన పౌరహక్కుల పరిధి చాలా విశాలమైంది. ఆ పౌరహక్కుల స్పృహ లోతుగా మన హృదయాల్లో, మనసుల్లో పాదుకుంటే అన్నిరకాల మతవిద్వేష దాడులపై ఆగ్రహం కలుగుతుంది. ఆవేశం పెల్లుబికుతుంది. వివేచనతో కూడిన ఆచరణను పురిగొల్పుతుంది. బయటే కాదు దేశంలోపలా పెట్రేగుతున్న విద్వేషాలకు ఎదురొడ్డి నిలబడగలిగితేనే ఆ పౌరహక్కులకు సార్థకత ఉంటుంది. అలా చేయలేనప్పుడు మనకు నైతికశక్తి కొరత ఏర్పడుతుంది. బంగ్లాదేశ్‌లోని అకృత్యాలపై బలహీన గొంతులకు కారణం ఆ కొరతే!బంగ్లాదేశ్ హిందువులు ఇప్పుడు అన్నివైపుల నుంచీ సంక్షభాన్ని ఎదుర్కొంటున్నారు. ఇస్లాం రాజ్యమతం అయిన తర్వాత, చట్టాలన్నిటికి ఆ మత సిద్ధాంతాలు, పద్ధతులు ప్రాతిపదికలవుతాయని ప్రకటించిన తర్వాత తమ అస్తిత్వాలు శాశ్వత ప్రమాదంలో ఉన్నాయనే భయమే వారిని ఆవహిస్తోంది.

# వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి



వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం

గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగాతీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు వారికి శేష వస్త్రాలు సమర్పించి స్వామి వారి మెమొంటోను ప్రధానం చేశారు. అంతకుముందు త్రిశూల చౌరస్తాను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ ఆలయ అభివృద్ధిలో భాగంగా మాడ వీధులు, ఇతరత్ర అభివృద్ధి పనులకోసం రూ. 70 కోట్లు నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండి మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు. దీంతోపాటు జాతరలో అగ్నిమాపక సిబ్బంది సైతం అందుబాటులో ఉన్నారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూదం, మట్కా, గుట్కా, నాటుసారా లేకుండా పూర్తిస్థాయిలో పోలీసులు నియంత్రించారు. కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు ఏసీపీలు పదిమంది సీఐలు, 25 మంది ఎస్సైలు, 350 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొని సేవలందించారు.

# యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా

## తిరుపతిలో అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోందని వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోందని సీఎం తెలిపారు. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో.. గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు.. వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా.. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరమన్న సీఎం.. తిరుపతిలో ఏర్పాటు చేసే ఏపీ-ఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా ఉండాలన్నారు. రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. తిరుపతిలోని ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీ ఫస్ట్ ఏర్పాటు కానుందన్న చంద్రబాబు.. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సూచించారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం

## మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాలి. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే.ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగింది. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారు" అని సీఎం అన్నారు.

# కోనసీమలో వైభవంగా ప్రభల ఉత్సవం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

# ఎన్నికలప్పుడే కాదు..

## ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తాం: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: ఎన్నికలప్పుడే కాదు, ప్రజలు ఎప్పుడు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పాలేరులో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తారని చెప్పారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, మద్దులపల్లి వద్ద కొత్త మార్కెట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సీపీఐ పార్టీ వందేళ్ల ఉత్సవాల్లో సీఎం పాల్గొంటారని వెల్లడించారు. ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశమవుతారని, ఈ సమావేశానికి కార్పొరేషన్ పరిధిలోని కార్యకర్తలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# ధరణి, భూ భారతి

## కుంభకోణంలో 15 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి

రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముంది" అని సీపీ తెలిపారు.

# హైదరాబాద్ మెట్రో రెండో దశ..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. "ఇప్పటికే మెట్రోను LT నుంచి స్వాధీనం చేసుకుని.. రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరు ప్రకటించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి మెట్రో రెండో దశ నిర్మాణం గురించి చర్చించాను. ముందుగా మెట్రో మొదటి దశను LT నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని ఖట్టర్ చెప్పారు. అందుకు సంబంధించిన ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి కావాలన్నారు. ఆ తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా ఖట్టర్ గుర్తు చేశారు" అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వంLT నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎంతో చర్చించి నిర్ణయించినట్లు కూడా ఖట్టర్ తెలిపారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరపున ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని.. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ప్రతిపాదించలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారుల పేర్లు పంపాలని కోరారు.

# గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత,

మొదటి పేజీ తరువాయి



'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని పరదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినందించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# మున్సిపల్ రిజర్వేషన్స్ లో రాజకీయ పక్షాలతో సమావేశం

**– జిల్లా కలెక్టర్ : ప్రతిక్ జైన్**

**భారతీయ వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, జనవరి:16,**



తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 – సెక్షన్ 7 కు అనుగుణంగా, మున్సిపాలిటీలలో సీట్ల (వార్డుల ) రిజర్వేషన్ ఆధారంగా నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు 2026 (యు ఎల్ భి)లో భాగంగా మున్సిపల్ వార్డు సభ్యుల రిజర్వేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలియ జేయుటకై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించ బడునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా లో అన్ని రాజకీయ పార్టీ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అందరు తేదీ : 17-01-2026 శనివారం నాడు ఉదయం 11:30 గంటలకు కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగే వార్డుల వారీగా రిజర్వేషన్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# శబరిమలలో రోడ్డు ప్రమాదం తెలుగు దంపతుల మృతి

**భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16.**



మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ దంపతులు శబరిమల నుంచి తిరుగు ప్రయాణంలో విషాదం చోటుచేసుకుంది కన్యాకుమారిలోని ఈ దంపతులు మంచిర్యాల జిల్లా లక్షట్ పేటకు చెందిన జనరల్ స్టోర్ యజమాని పాలకుర్తి సత్యనారాయణ 63 ఆయన భార్య రమాదేవి 59 అయ్యప్ప మాల తో శబరిమల దర్శనానికి వెళ్లారు అయ్యప్ప దర్శనం తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి బైపాస్ రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# "సత్తి" వంశీకుల గంగమ్మ తల్లిని దర్శించిన "సత్తి దంపతులు"



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
"సత్తి" వంశీకుల ఆరాధ్య దేవత శ్రీ గావు గంగమ్మ తల్లి ని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.గురువారం అనపర్తి పాత ఊరిలో బాపనమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న గావు గంగమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కర్రి భాస్కర్ రెడ్డి (భాసి), మల్లెటి వెంకటరెడ్డి (అబ్బు), మల్లిడి వినోద్ రెడ్డి, మల్లిడి సునీల్ రెడ్డి, మల్లిడి వీర్రాఘవ రెడ్డి (వీరయ్య కాపు) తదితరులు ఉన్నారు.

# పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీకి మకర సంక్రాంతి శుభాకాంక్షల వెల్లువ...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గౌరవ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మకర సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన వివేకానంద నగర్ డివిజన్ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, సంజీవ రెడ్డి గారు, శ్రీ శర్మ, మల్లయ్య, ఎల్లం నాయుడు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సంక్రాతి అంటే తెలుగు ప్రజల పెద్ద పండుగ అని వరుసగా నాలుగు రోజుల పాటు ఈ పండుగని జరుపుతా అని సంక్రాంతి రోజులలో పిండివంటలని తయారు చేయడం ఆనవాయితీ అని సంక్రాంతి రాక ముందే అనేక రకాల పిండి వంటలని తయారు చేస్తారని అలానే కొత్త బట్టలు ధరించి ఈ పండుగను ఘనంగా చేస్తారని తెలియజేసారు. ఇక మరో ప్రత్యేకం ఏమిటంటే హరిదాసులు గొబ్బిళ్ళతో ఇంటి ముందరి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ కృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం అని ఆధ్యాత్మిక గీతాలని పాడుతూ గజ్జెలతో నాట్యం చేస్తున్నప్పుడు చూస్తే ఎంతో రమణీయంగా ఉంటుంది అని పెద్దలు కూడా పిల్లల తో కలిసి గాలిపటాలని ఎగురవేస్తారని ఇవన్నీ చూస్తే చూడ ముచ్చటగా ఉంటుందని చైర్మన్ గాంధీ తెలియజేసారు.
11

# మహాశివరాత్రి జాగరణ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

– ఫిబ్రవరి 15న రహీంపుర క్రీడా మైదానంలో మహాశివరాత్రి జాగరణ వేడుకలు
– జాగరణ సేవా సమితి అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా

**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 16:**
రహీంపురా శ్రీ మహాశివ రాత్రి జాగరన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15 తేదీ రాత్రి కీ జాగరన్ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తామని సమితి నూతన అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా తెలిపారు. శుక్రవారం రహీంపురా లో జరిగిన శ్రీ మహా శివ రాత్రి జాగరన్ సేవా సమితి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షులుగా మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా రాజన్ కుమార్, కోశాధికారి గా రంజిత్ కుమార్, సహా కోశాధికారి గా రాజేందర్ సింగ్,



ఆర్గనైసింగ్ సెక్రటరీ గా తోట శ్రవణ్ కుమార్ , సలహాదారులు దీపావాలె శైలెందర్ సింగ్, గోపాల్ సింగ్, పి. రవీందర్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, జి. గోపాల్ సింగ్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఈ జాగరణ కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, రహీంపుర క్రీడా మైదానంలో జాగరణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగరణ సేవా సమితి నిర్వాహకులు బాగేష్ సింగ్, యాద శ్రీనివాస గుప్తా, రాజేందర్, పాండు, సందీప్ గుప్తా, నరేష్ గుప్తా, హరీష్, వరప్రసాద్, సచిన్ రాజ్ సింగ్, నర్సింగ్ రావు, ఆకారపు శ్రీనివాస గుప్తా, విజయ్ కత్రి, రమేష్, రాకీ వల,ప్యాట,రాజ్ కుమార్,ఐలాన్ గౌడ్ , బి నర్సింహులు గుప్తా, వెంకటేష్ గుప్తా, నరేష్ సింగ్, సతీష్, సిహెచ్ ప్రదీప్ కుమార్, రామస్వామి గుప్తా, నరసింహ, సురేందర్ సింగ్, నవీన్ ఆనంద్, నితిన్ రాజ్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన భారత సైనికులను మరిచిపోవద్దు

– శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్
– ఘనంగా ఆర్మీ డే వేడుకలు

**భారతీయ వెలుగు: శంకర్ పల్లి, జనవరి: 16.**
దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను ప్రతి భారతీయుడు రోజు తలుచుకోవాలని, వారిని స్ఫూర్తిగా తీసుకోని ప్రతి వ్యక్తి దేశం కోసం సమాజం కోసం పనిచేయాలని, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు ఆర్మీ డే దినోత్సవాన్ని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద సైనికులతో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ దేశానికి, ఇంటికి ఉపయోగపడని దేహం వ్యర్థం అని కాబట్టి నేటి ప్రతి యువతీ యువకులు పుట్టినా ఊరుకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కు భారతదేశానికి పేరును తీసుకొచ్చే విధంగా ముందుకు పోవాలన్నారు. ఇటీవల జరిగిన పహాల్గం దాడి పోరులో ఆపరేషన్ సింధూర్ పేరిట భారత ఆర్మీ పాకిస్తాన్ లో ఉన్న ముష్కర స్థావరాలను మట్టి కరిపించిన మహిళ అధికారులు విషయంలో యామిక సింగ్, సానియా ఖురేషి లు విజయకేతనం ఎగర




వేశరన్నారు. భారత ప్రధాని మోది తీసుకున్న సాహసోపేతమైన ఈ నిర్ణయాన్ని ప్రపంచం అభినంధించిదని తెలిపారు.10 సంవత్సరాలుగా ఆర్మీడే దినోత్సవం ను నిర్వహిస్తున్నందుకు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులందరూ ఎంతో సంతోషపడుతున్నారని నరేష్ కుమార్ తెలిపారు. అనంతరం వచ్చిన పిల్లలకు



విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం సైనికులు మాట్లాడుతూ పండుగ రోజు అందరు గాలిపటాలు ఎగరేసుకుంటూ తమ తమ కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటారని కానీ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాత్రం మిలటరీ వాళ్ళను వెతికి ఒకే వేదిక వద్ద పోగుచేసి మిలిటరీ వాళ్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న సైనికుల త్యాగాలను 10 మందికి చెప్పేందుకు కృషి చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి, వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, జాయింట్ సెక్రటరీ రవీందర్ యాదవ్, సభ్యులు కళావతి, నాగమణి మురళీకృష్ణ విజయ్, ఫణిందర్, ఆర్మీ అధికారులు, సైనికులు, కాలనీవాసులు జంగయ్య, కావ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు బొంగరాల పంపిణీ...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద చిన్నారులకు ఉచితముగా బొంగరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ పిల్లలు బొంగరాల ఆట ఆడటం వలన నైపుణ్యం ఏకాగ్రత పోటీతత్వం పెరుగుతుందని, ఇది పిల్లలలో సమన్వయాన్ని, వ్యూహాత్మక ఆలోచనను పెంచుతుందని, అలాగే గ్రామీణ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం అని బొంగరాన్ని నేర్పుగా తిప్పడం లక్ష్యాన్ని గురిపెట్టి కొట్టడం వలన ఆటగాడికి మంచి ఏకాగ్రత కలుగుతుందని అన్నారు. ఆట ఆడేటప్పుడు ప్రత్యర్థి బొంగరాన్ని



నేలకూల్చడానికి సరైన ఎత్తుగడలు వేయడం ఆటలో ముఖ్యం అని, ఇది కేవలం మానసిక ఆట మాత్రమే కాకుండా, బొంగరాన్ని విసరడం, దాని చుట్టూ తిరగడం వంటి శారీరక కదలికలు కూడా ఉంటాయని అన్నారు. స్మార్ట్ ఫోన్ల యుగంలో ఈ ఆటలు అంతరించి పోతున్నాయని, ఇలాంటి ఆటలు అంతరించిపోకుండా ఉండటానికే ప్రతి సంవత్సరం శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద చిన్నారులకు ఉచితంగా పతంగులను ఇలాంటి బొంగరాలను పంచుతూ వారిలో నైపుణ్యతను, ఆలోచన శక్తిని, సమన్వయాన్ని, ఐక్యతను పెంపొందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉన్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, జాయింట్ సెక్రెటరీ వాసిరెడ్డి లక్ష్మి నారాయణ, రమ్యగ్రౌండ్ మిత్రబృందం సభ్యులు అయినంపూడి శివ సత్యనారాయణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, బండారుపల్లి శ్రీనివాసరావు, రఘురామ్, పెండేల వెంకట కోటేశ్వరరావు, గోనెల దొరబాబు, రాచకొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆనందమే లక్ష్యంగా పతంగుల పంపిణీ

ఘనంగా సంక్రాంతి కనుమ వేడుకలు



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు శ్రీనగర్ కాలనీలో పండుగ వాతావరణం అంబరాన్ని తాకింది. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జమాల్‌పూర్ చందూలాల్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న పిల్లలు పండుగలను ఉత్సాహంగా జరుపుకోవడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. గత రెండు రోజులుగా భోగి, సంక్రాంతి పండుగలను కాలనీలో ఘనంగా నిర్వహించగా, అందులో భాగంగానే కనుమ సందర్భంగా పెద్దలు, పిల్లలకు పతంగులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మార్కాపురం మురళి, మణికొండ సాయిరాం, అనిల్ కుమార్, శివ చారి, ప్రశాంత్, దుర్గేష్, వేణు తదితరులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

# ఎమ్మెల్యే నల్లమిల్లి ని ఘనంగా సత్కరించిన ప్రయాణికులు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి)**




ఎంతోకాలంగా అనపర్తి రైల్వే స్టేషన్ లో జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు హాల్ట్ కు ఎదురుచూస్తున్న అనపర్తి, మండపేట, రామచంద్రపురం తదితర నియోజకవర్గాల నుండి ఎదురుచూస్తున్న ప్రయాణికుల కోరిక నెరవేరింది.ఈనెల ఆరవ తేదీ నుండి జన్మభూమి హాల్ట్ ఇవ్వడంతో హాల్ట్ కు కృషి చేసిన మూడు నియోజకవర్గాల పలువురి వ్యాపారులు శుక్రవారం అనపర్తి మండలం రామవరం లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అనపర్తి, బిక్కవోలు,రాయవరం, పెదపూడి, మండపేట తదితర మండలాలకు చెందిన వ్యాపారులు (ప్రయాణికుల బృందం) తమ కల సాకారం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని ఘనంగా సత్కరించారు.

# అనాథ వృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలి

– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 16:**



అనాథ వృద్ధులు, వికలాంగులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం భారతి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధులు, వికలాంగుల ఆశ్రమానికి నిత్యవసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగులు, అనాథ వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరుళ్ళమ్మ తల్లి మొక్కులు తీర్చిన మేడపాటి కుటుంబం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**




కోరిన కోరికలు తీర్చే తల్లిగా ప్రసిద్ధిగాంచిన అనపర్తి వీరుళ్ళమ్మ తల్లికి కోరిన కోరికలు నెరవేరిన తర్వాత ఏడాదికి ఒకసారి జరిగే జాతరోత్సవంలో ఇళ్ల వద్దకు అమ్మవారిని ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి,పాన్పు కార్యక్రమాన్ని నిర్వహించటం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా అనపర్తి కి చెందిన ఆదర్శ రైతు మేడపాటి వెంకటరెడ్డి అన్నపూర్ణ దంపతులు, మేడపాటి రామకృష్ణారెడ్డి లక్ష్మీ ప్రసన్న,మేడపాటి శివశంకర్ రెడ్డి గాయత్రి దంపతులచే వీరుళ్ళమ్మ అమ్మవారి గరగ ను ఖమంచంపై అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించి,మొక్కలు తీర్చుకున్నారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా, పాడి పంటలతో సుఖశాంతులు ఉండాలని చల్ల గరగ ఇంటింటికి వెళ్లి పసుపు పెరుగు కలిపిన నీళ్లను మామిడి ఆకుతో ఇంటి ముఖద్వారానికి , ఇళ్లల్లో జల్లడం వల్ల దుష్ట శక్తులు ప్రభావం ఉండదని భక్తులు విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఓం శక్తి సత్సంగం అధ్యక్షులు మేడపాటి వెంకటరమణారెడ్డి,సత్తి రామారెడ్డి గురుభవాని, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# 5వ అంతస్తు నుంచి పడి మూడేళ్ల చిన్నారి మృతి

- ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అన్షిక కన్నుమూత
- కూలి పనుల నిమిత్తం నగరానికి వచ్చిన బంజారా కుటుంబంలో విషాదం



**పేట్ బషీరాబాద్, జనవరి 16: తెలుగు వెలుగు**
నగరంలోని వారాహి కన్స్ట్రక్షన్ పేస్--2, దండమూడి ఎంక్లేవ్‌లో జరిగిన హృదయ విదారక ఘటన ఒక బంజారా కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. కూలి పనుల కోసం నగరానికి వచ్చిన దంపతుల మూడేళ్ల కూతురు ప్రమాదవశాత్తు 5వ అంతస్తు నుంచి కింద పడి మృతి చెందింది.
వివరాల్లోకి వెళితేతేదీ 12.01.2025 నాడు వారాహి కన్స్ట్రక్షన్ పేస్--2 దండమూడి ఎంక్లేవ్‌లోని 5వ అంతస్తులో నివాసం ఉంటున్న దోమన్ బంజారా, ఆశ బాయ్ బంజారా దంపతుల రెండవ కూతురు అన్షిక (వయస్సు : 3 సంవత్సరాలు) తల్లిదండ్రులు కూలి పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు బాల్కనీ నుంచి కింద పడింది. తీవ్ర గాయాలపాలైన చిన్నారిని వెంటనే ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ తేదీ 15.01.2026 రాత్రి సుమారు 9 గంటల సమయంలో వైద్యులు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అన్షిక తల్లిదండ్రులు చండీగఢ్ రాష్ట్రం, ముంగెలి మండలం, బోధిపురా గ్రామానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. బ్రతుకుతెరువు కోసం గత నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భవనంలో భద్రతా చర్యలు, చిన్నారిపై పర్యవేక్షణ అంశాలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.
చిన్నారి అకాల మృతి స్థానికులతో పాటు కార్మిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కూలి పనులు చేసే కుటుంబాల భద్రత, పిల్లల సంరక్షణపై మరింత అవగాహన అవసరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన పార్టీలోకి మహబూబ్ నగర్ నియోజకవర్గం యువత చేరిక...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి మహబూబ్ నగర్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన నల్లమల శివ, పి.ఆర్.రఘు ఆధ్వర్యంలో యువత జనసేన పార్టీలో చేరారు. వారిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పార్టీ కండువాని వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఎమ్. అనిల్ కుమార్,ఎమ్. ప్రశాంత్, ఏ.సంతోష్ తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి 02 రోజుల జైలు శిక్ష

- మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 02 ఇద్దరికి 20,000/- వేల జరిమానా
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 03 మందికి ఒక్కొక్కరికి 5000 రూ చొప్పున 15,000 జరిమానా
- మొత్తం జరిమానా 35,000/- డబ్బులు
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి




**గజ్వేల్ జనవరి 16, తెలుగు వెలుగు**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి,సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 02 ఇద్దరు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 02 ఇద్దరికీ 20,000/- జరిమానా విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (03) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 15,000/
ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ
రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు

# ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు వెంకటేశం,



**తెలుగు వెలుగు జనవరి 16 : బంట్వారం :**
ప్రజాస్వామ్య వ్యవస్థలో పరస్పర గౌరవం, వాస్తవాల ఆధారంగా చర్చించడం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత. ఇటీవల జరిగిన కొన్ని వ్యాఖ్యలు అనవసరంగా కఠినంగా అనిపించాయి. మా పార్టీ ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుంది, శుక్రవారం రోజు మా ప్రతినిధితో ఫేస్ టు ఫేస్ మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం తప్పుడు సమాచారం ఇవ్వదు.మా నాయకుడు బంట్వారం గ్రామానికి వెళ్లే కార్యక్రమంపై అనవసర అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం మా లక్ష్యం. ఈ సందర్భంలో, ప్రతి పార్టీ నాయకులు పరస్పర గౌరవంతో, ప్రజల ప్రయోజనాల కోసం చర్చించాలి.మా పార్టీ అభిప్రాయం: ప్రజల సమస్యల పరిష్కారం కోసం సహకారం అవసరం.వ్యక్తిగత విమర్శలు కాకుండా వాస్తవాల ఆధారంగా చర్చ జరగాలి.అభివృద్ధి కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాలి.మా నాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మా పార్టీ అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుంది, ప్రజలే మా శక్తి.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# రోడ్డు భద్రతా వారోత్సవాలలో 2 వ రోజు

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
- రాయపోల్ ఎస్సై మానస




**రాయపోల్ జనవరి 16, తెలుగు వెలుగు**
రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా 2 వ రోజు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మేరకు రాయపోల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్సై మానస ఎంపీడీవో ఎమ్మార్వో విద్యుత్ వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగాలతో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారికి రోడ్డు భద్రతపై ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించడం జరిగినది ఈ సందర్భంగా ఎస్సై మానస మాట్లాడుతూ ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపే సమయం లో తప్పని సరిగ్గా హెల్మెట్ పెట్టుకోవాలని పెద్ద వాహనాలు నడుపుతున్నప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, నిర్దిష్ట వేగంతో నడపాలని సూచించారు. ఎట్టిపరిస్థితులలో కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని తెలిపినారు సెల్ ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం అని,ప్రభుత్వ ఉద్యోగులందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై మానస సిబ్బంది ఏ ఈ ఎలక్ట్రికల్ శ్రీనివాస్ ,సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఎమ్మార్ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు

# కూకట్పల్లిలో ఘనంగా పతంగుల పండుగ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంక్రాంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోనీ పలు డివిజన్ లలో నిర్వహించిన పతంగుల పండుగ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యకర్తలతో కలిసి పతంగులు ఎగిరేసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంక్రాంతి మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీక లని కుటుంబాలు సమాజం ఒకటిగా కలిసే ఈ పండుగ మనలో ఐక్యతను ఆనందాన్ని నింపుతుంది అన్నారు. ముఖ్యంగా పతంగుల పండుగ పిల్లల్లో సృజనాత్మకతను, ఉల్లాసాన్ని పెంపొందిస్తుం దని ఇలాంటి సంప్రదాయ వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ మన సాంస్కృతిక విలువలను రాబోయే తరాలకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిదేనన్నారు. కార్యకర్తల శ్రమతోనే పార్టీ బలోపేతం అవుతుందనీ అందరూ కలిసి ప్రజల కోసం నిరంతరం పనిచేద్దాం అని వడ్డేపల్లి తెలిపారు.





# సంప్రదాయం--సంస్కృతికి ప్రతీక సంక్రాంతి పండుగ ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, జనవరి 16 తెలుగు వెలుగు**
సంక్రాంతి పండుగ మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే మహత్తర పండుగ అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పతంగులు ఎగరవేసి పండుగ సందడిని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగే సంక్రాంతి అని తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సౌభాగ్యాన్ని నింపాలని ఆకాంక్షించారు. పండుగలను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని, ఐక్యతను పెంపొందించేలా జరుపుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**గట్టుప్పల.జనవరి15.తెలుగు వెలుగు**
గట్టుప్పల మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన మెదటి బహుమతి గట్టుప్పల ఏవి స్పోర్ట్స్ అకాడమీ విజేత 30.000. రెండోవ బహుమతి చమలపలి గ్రామం విజేత 20.000 రూపాయలను సర్పంచ్ నామని జగన్నాథం ఏఎస్సై ఆంజయ్య నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ బహుమతులు అందజేశారు .సర్పంచ్ నామని జగన్నాథం ఏ.ఎస్సై ఆంజయ్య నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు.చెడు వ్యసనాలకు వెళ్లకుండా యువత లక్ష్యం తో ముందుకు వెళ్లాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో , చమలపల్లి గ్రామ సర్పంచ్ మదిగొండ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య, పగిల్ల శంకర్,బిమాగాని మల్లేశం, పెదగని నరేందర్, లడే యదయ్య, చంద్రయ్య రాంబాబు , మెదుగు బల్రెడ్డి,గంట రమేష్,శ్రీషేలం, చిలువేరు వేణు ప్రశాంత్, మొద్దు నవీన్,వోడ్డేపల్లి సైదులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి సెలవుల ముగింపు

- తిరుగు ప్రయాణాలకు సన్నాహాలు
- ట్రాఫిక్ జామ్ లేకుండా వాహనాల మళ్లింపు

సంక్రాంతి సంబురాల ముగింపుతో పల్లెలకు వెళ్లిన వారు ఇళ్లకు చేరే సమయం ఆసన్నమైంది. శని, ఆదివారాల్లో నగరాలకు బయలుదేరనున్నారు. ఈ క్రమంలో రోడ్లు జామ్ కాకుండా, ట్రాఫిక్ చిక్కులు ఏర్పడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీని తగ్గించేందుకు నల్గొండ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద ÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ పనులు జరుగుతుండటతంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.దారి మళ్లింపు వివరాలు ఇలావున్నామి. గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, కొండమల్లేపల్లి,చింతపల్లి,మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలలను మాచర్ల,నాగార్జునసాగర్, పెద్దవూర,కొండపల్లేపల్లి, చింతపల్లి-మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తారు. నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను నల్లగొండ,మాల్రిగూడ బై పాస్ -మునుగోడు , నారాయణపూర్- చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్ తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను కోదాడ-హుజూర్‌నగర్-మిర్యాలగూడ-హాలియా-చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ఎన్. హెచ్ 65 విజయవాడ -హైదరాబాద్ రహదారి పై చిట్యాల,పెద్దకాపర్తిలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నందున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుంచి భువనగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగుతుంది.ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయవాడ, హైద్రాబాద్ పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్రయాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.

# దళిత మంత్రి జిల్లాలో దళితులపై బుల్డ్ జర్



**తెలుగు వెలుగు సంగారెడ్డి జనవరి 16-**
దళిత మంత్రి దామోదర్ రాజనర్సిహ గారి జిల్లాలో దళితులపై బుల్డోజర్ రాజకీయాలా..? ఓటు వేయకపోతే ఇంటిని బుల్డోజర్ తో కూల్చేస్తారా..? దళితుడి కుటుంబం పై దౌర్జన్యం చేసి బుల్డోజర్ తో ఇంటిని కూలిచేసిన పెత్తందారుడుని అతడి అనుచరులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి దళితులపై దౌర్జన్యం పాల్పడిన పెత్తందారుడిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.
బాధిత దళిత కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుంది..
ఘటన జరిగి 25 రోజులైనా పట్టించుకోని ప్రభుత్వం యంత్రాంగం..
సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ సంగారెడ్డి ఎస్పీ ఆఫీసులో బాధితులతో కలిసి సిపిఎం నాయకులు వినతి
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేయలేదని గ్రామ పెత్తందారి సర్పంచ్ కుమారుడు ప్రసాద్ రెడ్డి దళితుడు రాములు కుటుంబంపై దౌర్జన్యం చేసి ఇంటిని బుల్డోజర్ తో కూల్ చేశారు..

# ఇళ్ల ఎదుట తీర్చిదిద్దిన రంగవల్లికలు



**గజ్వేల్ జనవరి 16, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఉదయాన్నే లేచి ఇళ్ల ఎదుట తీర్చిదిద్దిన రంగవల్లికలు అమితంగా ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు సంక్రాంతి సంబురాల్లో మునిగితేలారు రంగు రంగుల ముగ్గులు వేస్తూ హ్యాపీ పొంగల్ సంక్రాంతి శుభాకాంక్షలు సందేశాలు రాస్తూ పండగ శోభను మరింత పెంచారు ఈ సందర్భంగా మండల ప్రజలు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు పిల్లల ఉత్సాహం వారి కలాత్మక ప్రతిభను అందర్నీ ఆకట్టుకుంది ఈ ముగ్గులు గ్రామాన్ని కి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సాహలతో జరుపుకున్నారు

## నగరంలో గ్రేట్ రాజ్‌కమల్ సర్కస్ ప్రారంభం

**భారతీయ వెలుగువరంగల్, జనవరి 16**




గ్రేటర్ వరంగల్ 23వ డివిజన్ పరిధిలోని ఇస్లామియా గ్రౌండ్‌లో గ్రేట్ రాజ్‌కమల్ సర్కస్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ రిబ్బన్ కట్ చేసి సర్కస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పిల్లలు, పెద్దలు సర్కస్‌ను వీక్షించి ఆనందించాలని,అంతరించిపోతున్న సర్కస్ కళను ప్రజలు ఆదరించాలని కోరారు.సర్కస్ ఆర్గనైజర్ తయ్యబ్ అస్లాం మాట్లాడుతూ.. ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసే అత్యంత ప్రమాదకరమైన విన్యాసాలు, జోకర్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. 50 అడుగుల ఎత్తులో జూలా విన్యాసాలు,మోటార్ సైకిల్ జంపింగ్, క్యాండిల్ బ్యాలెన్స్,రింగ్ డాన్స్,అరేబియన్ ఫైర్ డాన్స్, మణిపూర్ కళాకారుల కత్తుల విన్యాసాలు,స్టిక్ జగిలింగ్, వెయిట్ లిఫ్టింగ్,నాజూకైన తాడుపై బ్యాలెన్స్ వంటి ఎన్నో విన్యాసాలు ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ప్రతి రోజూ మూడు షోలు నిర్వహిస్తామని,సుమారు 40 రోజుల పాటు సర్కస్ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు సంతోష్ షిండే, శ్రీకాంత్, మేనేజర్ ఫిరోజ్ అలీతో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## ఫలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృషి

» వరంగల్‌లో ఆకాశవాణి క్వార్టర్స్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు
» అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ
» వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిర్విరామంగా కృషి చేసి సాధించిన ఎంపీ డా. కడియం కావ్య
» కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పెన్షనర్లకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి
» వెల్‌నెస్ సెంటర్ సేవలను కొనసాగించేందుకు త్వరితగతిన పనులు చేపట్టాలని సిజిహెచ్ఎస్ డైరెక్టర్‌కు సూచించిన ఎంపీ డా. కడియం కావ్య
» తన ఎంపీ నిధులతో సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతానని వెల్లడి
» వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
వరంగల్ నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఏడాదిన్నర కాల నిరంతర కృషికి కీలక విజయం లభించింది. మొదట వరంగల్ జిల్లాలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు నాలుగు అనువైన ప్రభుత్వ కార్యాలయాలను అధికారులతో కలిసి ఎంపీ స్వయంగా పరిశీలించారు. వాటిలో వరంగల్‌లోని ఆకాశవాణి పరిధిలోని సిబ్బంది క్వార్టర్స్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘకాలంగా అమలుకు నోచుకోని వరంగల్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం పార్లమెంట్ సమావేశాల్లోనూ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారులతోనూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేసిన నిరంతర సంప్రదింపులు, కృషి ఫలితంగా వెల్‌నెస్ సెంటర్ మంజూరైంది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సుమారు 22 కేంద్రాలకు వెల్‌నెస్ సెంటర్‌లకు మంజూరు లభించగా, వరంగల్ జిల్లాకు మాత్రమే పూర్తి అనుమతులు లభించాయని ఎంపీ స్పష్టం చేశారు. వెల్‌నెస్ సెంటర్‌ను తన ఎంపీ నిధుల ద్వారా కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేసారు. వరంగల్ పరిధిలో ఉన్న 54 ప్రధాన పట్టణాల్లో నివసిస్తున్న 15 వేల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఆరోగ్య సేవల సదుపాయాలు అందించడంలో ఈ వెల్‌నెస్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు లభించడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు వైద్య-ఆరోగ్య సంబంధిత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు. తన విన్నపాల పట్ల సానుకూలంగా స్పందించి వెల్‌నెస్ సెంటర్ మంజూరు చేసిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్‌కు మంజూరైన వెల్‌నెస్ సెంటర్‌లో వెంటనే పనులు ప్రారంభించాలని సిజిహెచ్ఎస్ డైరెక్టర్ రోహిణి గారిని ఎంపీ కోరారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారి చొరవతో పరిష్కారమై వెల్‌నెస్ సెంటర్ మంజూరు కావడంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్లు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు వెల్‌నెస్ సెంటర్ సేవల కోసం హైదరాబాద్ లేదా ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై వరంగల్‌లోనే వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

## 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు ఘనంగా ముగిశాయి





**భారతీయ వెలుగుకాజీపేట, జనవరి 16**
తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నిర్వహించిన ఖోఖో ఆటలు ఘనంగా ముగిసాయి. ఐదవ రోజు ఫైనల్ కొచ్చిన మెన్స్ రాజస్థాన్ ఇండియన్ రైల్వేస్ మధ్య హెూరాహెూరి లో గెలుపొందిన ఇండియన్ రైల్వేస్ ఉమెన్స్ మధ్యలో జరిగిన రాజస్థాన్, ఒరిస్సా మధ్యలో హెూరాహెూరీలో లిరాజస్థాన్ గెలవడం జరిగింది గెలుపొందిన రెండు టీములకు శుభాకాంక్షలు తెలియజేసిన 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ.. ఓడిపోయిన రెండు టీములకు ఇయ్యాల ఓటమి రేపు గెలుపుకు నాంది అని నిరాశ పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, అశోక్, దేవర రమేష్, గంగుల రాజి రెడ్డి, శీను చింటూ కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమమే నా ధ్యేయం

» న్యాయవృత్తి గౌరవ పరిరక్షణకే నా పోటీ: రాష్ట్ర బార్ కౌన్సిలర్ అభ్యర్థి నల్లా మహాత్మ
» తన సీరియల్ నంబర్ 76, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రార్థన
» రాష్ట్ర బార్ కౌన్సిలర్ అభ్యర్థి నల్లా మహాత్మ






**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
న్యాయవాదుల హక్కులు, సంక్షేమం, వృత్తి గౌరవ పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర బార్ కౌన్సిలర్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు సీనియర్ న్యాయవాది టి-పిసిసి రాష్ట్ర లీగల్ సెల్ మానవ హక్కులు, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు, మాజీ ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ వరంగల్ ఉపాధ్యక్షులు, మాజీ బార్ అసోసియేషన్ వరంగల్ ప్రధాన కార్యదర్శి, రాజీవ్ అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ వ్యవస్థాపక డైరెక్టర్, అదలత్ లయన్స్ క్లబ్ చార్టర్డ్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు నల్లా మహాత్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ అనేది న్యాయవ్యవస్థకు మార్గదర్శక సంస్థగా కీలక బాధ్యతను నిర్వహిస్తుందని, అలాంటి సంస్థలో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి బలమైన స్వరం అవసరమని, న్యాయవృత్తి అనేది సమాజానికి న్యాయం అందించే పవిత్ర బాధ్యత అని, అలాంటి వృత్తిలో ఉన్న న్యాయవాదులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అనేక సంక్షేమ పథకాలు , సమర్థంగావంతంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి అందాల్సిన అవసరం ఉందన్నారు. బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువ న్యాయవాదులకు వృత్తిలో స్థిరపడేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం తన ప్రధాన కార్యాచరణగా ఉంటుందని స్పష్టం చేశారు. కోర్టుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, లైబ్రరీల ఆధునీకరణ, డిజిటల్ సౌకర్యాల విస్తరణ, సీనియర్--జూనియర్ న్యాయవాదుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే, న్యాయవాదుల సంక్షేమ నిధుల పటిష్టత, వైద్య బీమా, పెన్షన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు న్యాయవృత్తి భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమని పేర్కొంటూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులందరూ తనకు మద్దతు తెలపాలని, తన సీరియల్ నంబర్ 76 అని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా నల్లా మహాత్మ విజ్ఞప్తి చేశారు.

## అనాథ వృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలి

» బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
అనాథ వృద్ధులు, వికలాంగులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం భారతి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధులు, వికలాంగుల ఆశ్రమానికి నిత్యవసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగులు, అనాథ వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాగరణ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

» ఫిబ్రవరి 15న రహీంపుర క్రీడా మైదానంలో మహాశివరాత్రి జాగరణ వేడుకలు
» జాగరణ సేవా సమితి అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
రహీంపురా శ్రీ మహాశివ రాత్రి జాగరన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15 తేదీ రాత్రి కీ జాగరన్ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తామని సమితి నూతన అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా తెలిపారు. శుక్రవారం రహీంపురా లో జరిగిన శ్రీ మహా శివ రాత్రి జాగరన్ సేవా సమితి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షులుగా మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా రాజన్ కుమార్, కోశాధికారి గా రంజిత్ కుమార్, సహా కోశాధికారి గా రాజేందర్ సింగ్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గా తోట శ్రవణ్ కుమార్ , సలహాదారులు దీపావాలె శైలెందర్ సింగ్, గోపాల్ సింగ్, పి. రవీందర్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, జి. గోపాల్ సింగ్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఈ జాగరణ కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, రహీంపుర క్రీడా మైదానంలో జాగరణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగరణ సేవా సమితి నిర్వాహకులు బాగేష్ సింగ్, యాద శ్రీనివాస గుప్తా, రాజేందర్, పాండు, సందీప్ గుప్తా, నరేష్ గుప్తా, హరీష్, వరప్రసాద్, సచిన్ రాజ్ సింగ్, నర్సింగ్ రావు, ఆకారపు శ్రీనివాస గుప్తా, విజయ్ కత్రి, రమేష్, రాకీ వల,ప్యాట,రాజ్ కుమార్,ఐలాన్ గౌడ్ , బి నర్సింహులు గుప్తా, వెంకటేష్ గుప్తా, నరేష్ సింగ్, సతీష్, సిహెచ్ ప్రదీప్ కుమార్, రామస్వామి గుప్తా, నరసింహ, సురేందర్ సింగ్, నవీన్ ఆనంద్, నితిన్ రాజ్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. బెంచీలు పంపిణీ



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి సూచనల మేరకు కో-ఆర్డినేటర్ గుణ సాగర ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం బెంచీలు అందజేశారు. ప్రజల సౌకర్యం కోసం ఆలయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, ఎంపీడీవో పద్మావతి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, నాయకులు సలీం, భాస్కర్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ నగర్ గ్రామంలో.. ఘనంగా క్రికెట్, ముగ్గుల పోటీలు



**భారతీయ వెలుగురేగొండ, జనవరి 16**
భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా.., కిశే?లెంకల వెంకటరెడ్డి, వారి కూతురు విజయ రెడ్డి జ్ఞాపకార్థం.., కూతురు లెంకల సునంద, పెద్ద మనవడు పట్టేటి దిలీప్ రెడ్డి క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన వారికి షీల్డ్, మెమెంటో అందజేశారు. వారి ఆత్మకు శాంతికలగలని, అలాగే వారి కుటుంబ సభ్యులకి ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా, నిండునూరేళ్ళు చల్లగా చూడాలని కోరుకుంటూ,గ్రామ ప్రజల తరపున, గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ నగర్ గ్రామస్తులు, గ్రామపంచాయతీ పాలకవర్గం నాయకులు, టీం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రత్ననగర్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

» పిల్లలకు కైట్స్ పంపిణీ చేసిన రాజేష్ లాల్

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 16**
మకర సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రత్నానగర్ బస్తీ లో కమ్యూనిటీ హాల్ వద్ద రాజేష్ లాల్ ఆధ్వర్యంలో పిల్లలకు గాలిపటాలను పంపిణీ చేయడం జరిగింది. బస్తీ పెద్దలు మురళీకృష్ణ, ఆర్.నర్సింగ్ రావు, రామకృష్ణ, ఎం బి కిషోర్, బి.రాము యాదవ్, సతీష్ చంద్ర గౌడ్, పాతకోటి మహేష్, నందు ముదిరాజ్, రామాచారి, గణపతి, బి. సతీష్, సాయి, లింగం, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంటిని పరిశీలించి పంచనామ నిర్వహించిన జమ్మికుంట అధికారులు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :జనవరి 16**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని దుర్గా కాలనీలో గురువారం (15-01-2026) రోజున చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒకే ఇంటిలో రెండు కుటుంబాలకు చెందిన ఇళ్ల భాగాలు పూర్తిగా దగ్ధమై భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఘటన సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



ఈ అగ్నిప్రమాదంపై జమ్మికుంట గిర్దావరి గడ్డం శంకర్, జి.పి.ఓ సతీష్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించి, స్థానిక ప్రజలు, బాధితుల సమక్షంలో పంచనామ నిర్వహించారు. ఇంటి పరిస్థితి, కాలిపోయిన వస్తువులు, జరిగిన నష్టం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారికంగా నమోదు చేశారు.
అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇల్లు పూర్తిగా తాళం వేసి ఉండటంతో మంటలు అదుపు చేయడం తీవ్రంగా కష్టమయ్యింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి, నిమిషాల్లోనే ఇంటి మొత్తం భాగానికి వ్యాపించాయి. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, లోపలికి వెళ్లే వీలు లేకపోవడంతో అగ్నిప్రమాద తీవ్రత పెరిగింది.
ఈ ఇంటిలో నివసిస్తున్న గుజేటి రాజేశ్వరి భర్త లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరూ లేని సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణ నష్టం జరగకపోవడం ఊరట కలిగించే అంశమని అధికారులు పేర్కొన్నారు. అయితే ఇంట్లో ఉన్న బట్టలు, గృహోపకరణాలు, వంట సామాగ్రి, ఫర్నిచర్‌తో పాటు సుమారు రూ.40 వేల నగదు పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు బాధితులు తెలిపారు. ఈ కుటుంబానికి సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు లక్ష్మయ్య అధికారులకు వివరించారు.
అదే ఇంటిలో నివాసం ఉంటున్న మరో బాధితురాలు భాషవేణి యశోద భర్త మల్లేష్ కుటుంబానికి చెందిన గదిలో కూడా మంటలు వ్యాపించి, వారి ఇంటిలోని సామాగ్రి మొత్తం కాలిపోయిందని తెలిపారు. ఫ్రిజ్, టీవీ, ఫ్యాన్లు, మంచాలు, బట్టలు, వంట పాత్రలు సహా సుమారు రూ.1 లక్ష 10 వేల విలువైన వస్తువులు నష్టపోయినట్లు వారు వాపోయారు.
ఈ సందర్భంగా గిర్దావరి గడ్డం శంకర్, జి.పి.ఓ సతీష్ మాట్లాడుతూ అగ్నిప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసి పంచనామ పూర్తిచేశామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన తక్షణ సహాయం, పరిహారం అందేలా తహసీల్దార్‌కు నివేదిక పంపించి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.
అగ్నిప్రమాదం కారణంగా బాధిత కుటుంబాలు నిరాశ్రయ స్థితిలో ఉన్నాయని, వారికి తక్షణమే ఆహారం, దుస్తులు, నివాస ఏర్పాట్లు కల్పించేలా సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించి షార్ట్ సర్క్యూట్ కారణాలను నిర్ధారించనున్నట్లు తెలిపారు.
ఈ ఘటనతో దుర్గా కాలనీ వాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా విద్యుత్ వైర్ల తనిఖీలు, భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

## సాయిపేట్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్



**భారతీయ వెలుగు, అందోలు (జనవరి 16)**
అందోలు నియోజకవర్గం వట్పల్లి మండలంలోని సాయిపేట్ గ్రామంలో కార్చెర్ల సంగమేశ్వర్, నల్లవల్లి అడివప్ప, ఆలూరి వీరన్న, కాలాలి యాదగౌడ్ ఆధ్వర్యంలో విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభ చూపితే గ్రామానికి మంచి గుర్తింపు, పేరు, ప్రఖ్యాతులు వస్తాయని వారు పేర్కొన్నారు మరియు ముందుతరం యువతకు దిశానిర్దేశం అవుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ ఆలూరి సంతోష-- ఆంజనేయులు క్రీడాకారులను అభినందించి టాస్ వేసి తొలి ఆటను సర్వీస్ చేసి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. మొత్తం 5 జట్లు పోటీలో తలపడగా ప్రథమ బహుమతిగా రూ.6000, రెండవ బహుమతిగా రూ.4000 క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు, పెద్దలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు అధికారిక సెలవు ప్రకటించాలి

- మంత్రి సీతక్కకు సామాజిక ఉద్యమకారుడు విశాల్ కుమార్ వినతి



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధికారిక సెలవు ప్రకటించాలని కోరుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు వేములవాడ పట్టణానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు విశాల్ కుమార్ శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశాల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జాతర సమయంలో కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాకు మాత్రమే సెలవు ఇస్తున్నారని, దీనివల్ల రాష్ట్రంలోని ఇతర జిల్లాల ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు అమ్మవార్లను దర్శించుకునే వీలు కలగడం లేదని, తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన జాతర ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా జాతర సమయంలో రాష్ట్రవ్యాప్త అధికారిక సెలవు ఇవ్వాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, కేబినెట్ సమావేశంలో చర్చించి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపును హర్షిస్తూ జమ్మికుంట లో సంబరాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 16**
మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, బిజెపి పార్టీ అత్యధిక సంఖ్యలో మున్సిపాలిటీల గెలుపును హర్షిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, 227 మున్సిపాలిటీల్లో దాదాపు 150 పైగా మున్సిపల్ చైర్మన్ లను గెలుచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విరక్తి చెందారని, ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇవ్వకుండా, రైతులకు రైతు బంధు నిధులు ఇప్పటి వరకు వేయలేదని, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు మోసం చేశాయని, వీటికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు,





రేపు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం కాబట్టి జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశు రాం, గట్టు రాకేష్, ఆవాంచ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
-ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన మంత్రి, ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ,అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు ఆర్ అండ్ బీ ఆద్వర్యంలో కొనసాగుతుండగా, శుక్రవారం మంత్రి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ విస్తరణ పనులు, మ్యాపులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిని బొంద పెట్టుడు ఖాయం.

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 16**
కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుదాం.కరీంనగర్ కు కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందాం.కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు రాజేందర్ రావ్ సమక్షంలో రేకుర్తి నుంచి 200 మంది నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరిక.కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ని ప్రజలంతా బొంద పెట్టుడు పెట్టుడు ఖాయమని తేలిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపునిచ్చారు.శుక్రవారం కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు



నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతో పాటు కరీంనగర్ కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక సంస్థపై జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ,బిజెపి కి గట్టి బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజేంద్రరావుకి అసెంబ్లీ ఇన్చార్జి నియమించడం ద్వారా నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్

- రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో అభివృద్ధి
- క్యాంపు కార్యాలయంలో అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.
యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా, వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు.. ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐ-సైబర్ సెక్యూరిటీ, సెమీ కండక్టర్ల డివైజెస్-సెన్సర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా పాలసీలు
రూపొందిస్తోందని వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రొత్సహిస్తోందని సీఎం తెలిపారు. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో.. గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు.. వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా.. స్టార్టప్ కంపెనీలను ప్రొత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

## వైజాగ్ షాపింగ్ మాల్‌లో మహిళ బ్యాగ్ చోరీ 24 గంట్లోనే చోరీని ఛేదించిన పోలీసులు

సంక్రాంతి పండుగ రోజున గాజువాకలో చోరీ జరిగింది. ఈ చోరీని 24 గంటల్లోనే గాజువాక క్రైమ్ పోలీసులు ఛేదించారు. సంక్రాంతి సందర్భంగా వైజాగ్ షాపింగ్ మాల్‌లో ఏ వస్తువైనా రూ.180కే అంటూ భారీ సేల్‌ను ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో ఓ మహిళ షాపింగ్ మాల్ లోపలికి వెళ్లే సమయంలో తన బ్యాగ్‌ను సెక్యూరిటీ వద్ద ఉంచింది. అయితే.. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన బ్యాగ్‌తో పాటు సెక్యూరిటీ వద్ద ఉంచిన మరో బ్యాగ్‌నూ దొంగలించాడు. ఆ బ్యాగ్‌లో రూ.50 వేల నగదుతో పాటు 11 తులాల బంగారం ఉన్నట్టు గుర్తించిన సదరు వ్యక్తి.. దాన్ని తనతో పాటు తీసుకెళ్లిపోయాడు.
తన బ్యాగ్ కనిపించకపోవడంతో వెంటనే ఆ మహిళ గాజువాక క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వైజాగ్ షాపింగ్ మాల్‌లో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఆ ఫుటేజీ ఆధారంగా నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని ట్రాక్ చేశారు.
ఒక్కరోజు వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేశారు పోలీసులు. దొంగలించిన బ్యాగ్‌ను శ్మశానవాటికలో దాచినట్లు విచారణలో తెలిపాడు నిందితుడు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు అలాగే ఉన్నట్లు గుర్తించారు. అనంతరం.. బాధితురాలికి తిరిగి బ్యాగ్‌ను అప్పగించారు గాజువాక క్రైమ్ పోలీసులు. పండుగ పూట బంగారం, నగదును గుర్తుతెలియని వ్యక్తి దొంగలించడంతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురైంది. చివరకు పోలీసులు ఎంతో చాకచక్యంగా కేసును ఛేదించి.. బ్యాగ్‌ను తిరిగి అప్పగించడంతో బాధితురాలు హర్షం వ్యక్తం చేసింది. ఈ విధంగా సమర్థవంతంగా కేసును ఛేదించిన గాజువాక క్రైమ్ పోలీసుల ప్రతిభకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందనలు తెలిపారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 17, 2026

# జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు..

**– రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 16:**
గోదావరిఖని సమీపంలోని గోదావరి నది ఒడ్డున జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం అర్జీ 1 జియం లలిత్ కుమార్ తో కలసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు కైట్ ఎగిరేసి పండుగ సందడిలో పాల్గొన్నారు. నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఓటర్ జాబితా విడుదల

**– మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఫోటో ఓటర్ జాబితాను మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో తన సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.సంపత్, టిపిబివో బి.వినోద్,టివో పి.అన్వేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరైవ్ – అలైవ్ ముఖ్య లక్ష్యమే సురక్షిత ప్రయాణం

**– రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలతో సమన్వయం**
**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**






**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 16:**
రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల వాహనదారుల ప్రాణాల రక్షణే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్గదర్శకత్వంలో డీసీపీ బి.రామ్ రెడ్డి, రామగుండం ట్రాఫిక్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ, తదితర శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి డీసీపీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అరైవ్ – అలైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో సమన్వయం చేస్తున్నామని సీపీ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాది 30 శాతం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అందులో భాగంగా మున్సిపల్, విద్య, ఆరోగ్య, రోడ్డు రవాణా, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు ట్రాఫిక్ పై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సమన్వయముతో అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఇందుకోసం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్ ఇతర ఫోర్ వీల్ నడిపే వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే ప్రతి వాహనదారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఇవి చట్టపరంగానే కాకుండా ప్రమాద సమయంలో ఆర్థిక భద్రతను కూడా కల్పిస్తాయని సీపీ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, వారి బాధ్యతాయుత ప్రవర్తనతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపి హెల్మెట్ లను పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎంఇఓ మల్లేష్, సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కృపా భాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు, భవనాల శాఖ డి ఈ జాఫర్, ఆర్ టి సీ ఏ డి ఎం రామగుండం, ఎస్ ఐ రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ ఐ లు హరిశేఖర్, రామరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల ఫైనల్ పబ్లికేషన్ పూర్తి మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 16**
రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన స్పష్టమైన ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఫైనల్ పబ్లికేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అధికారికంగా ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని, ఆ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించబడేందుకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ అనంతరం వచ్చిన అభ్యంతరాలు, సూచనలను సమగ్రంగా పరిశీలించి, అన్ని కోణాల్లో పరిశీలన జరిపిన తర్వాతే ఫైనల్ పబ్లికేషన్ పూర్తి చేయడం జరిగిందని వివరించారు.
పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ద్వారా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సులభంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల మార్పులు, విలీనాలు, కొత్తగా ఏర్పాటు చేసిన కేంద్రాల వివరాలను నోటీస్ బోర్డులో స్పష్టంగా పొందుపరిచామని, ప్రతి ఓటరు తప్పనిసరిగా ఈ వివరాలను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.
అలాగే, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు కూడా పోలింగ్ స్టేషన్ల ఫైనల్ జాబితాను పరిశీలించి ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే ఎన్నికల నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందన్నారు.
ఎన్నికల ప్రక్రియలో ప్రతి స్థాయి సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ఓటర్లకు పూర్తి సమాచారం అందేలా చూడాలని అధికారులకు సూచించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టి.పి.వి.ఓ శ్రీధర్, టి.పి.బి.ఓ దీపిక, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, వివిధ వార్డుల వార్డ్ ఆఫీసర్లు, ఎన్నికల విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష కూడా నిర్వహించినట్లు సమాచారం.

# ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్ ఘన ముగింపు

## క్రీడా స్ఫూర్తితో మెరిసిన యువత, విజేతగా 'ఫ్రెండ్స్ ఫరెవర్ణ, రన్నరప్‌గా 'శివసేన'

**భారతీయ వెలుగు ప్రతినిధి ఆత్మకూర్ :జనవరి 16**
శ్రీ మేధ వి జూనియర్ కాలేజీలు మరియు లిటిల్ మేధ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్ణ (ఏపీఎల్) సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడా స్ఫూర్తిని చాటుతూ, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఆత్మకూర్ పరిసర ప్రాంతాల్లో విశేష ఆదరణ పొందింది.

**పోటాపోటీగా సాగిన మ్యాచ్‌లు**
టోర్నమెంట్ ప్రారంభం నుంచే ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. పలు బలమైన జట్లు పాల్గొని తమ సత్తా చాటాయి. సెమీఫైనల్స్ నుంచి ఫైనల్ వరకు ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ముఖ్యంగా యువ క్రికెటర్ల ఆటతీరు, ఫీల్డింగ్, బౌలింగ్, బ్యాటింగ్ ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది.

**ఉత్కంఠభరిత ఫైనల్ -- ఫ్రెండ్స్ ఫరెవర్ విజయం**
తుది పోరులో 'ఫ్రెండ్స్ ఫరెవర్ణ జట్టు అద్భుతమైన సమన్వయంతో ఆడి విజేతగా నిలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ సమతుల్యత ప్రదర్శిస్తూ ప్రత్యర్థిని కట్టడి చేసింది. చివరి వరకు పోరాడిన 'శివసేన' జట్టు ధైర్యసాహసాలతో ఆడి రన్నరప్‌గా నిలిచి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకుంది.




గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ రెండు జట్లు క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచాయి.

**అతిథుల ప్రశంసలు**
ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్వతగిరి సర్పంచ్ మహేశ్వరి రాజు, పావని రవి, కొంపెల్లి రవి, జయపాల్ రెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, టీమ్ వర్క్, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి సరైన దిశలో నడిపిస్తాయని పేర్కొన్నారు.

**డైరెక్టర్ కందగట్ల నరేంద్ర ప్రసంగం**
శ్రీ మేధ విద్యాసంస్థల డైరెక్టర్ కందగట్ల నరేంద్ర మాట్లాడుతూ, యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ఉద్దేశంతోనే ఈ ఏపీఎల్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం, క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవడం నిజమైన క్రీడాకారుల లక్షణమని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండాలని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

**భారీగా పాల్గొన్న ప్రజలు**
ఈ టోర్నమెంట్‌కు క్రీడాకారులతో పాటు స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు, శ్రీ మేధ విద్యాసంస్థల సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ముగింపు కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ మహేశ్వరి రాజు, పావని రవి, కొంపెల్లి రవి, జయపాల్ రెడ్డిలతో పాటు తళ్ళ కిరణ్, మంతుర్తి రవి, మార్త కేదారి, చిమ్మని దేవరాజు, వడ్డెపల్లి వేణు, గుండెబోయిన శ్యామ్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.
గ్రామీణ యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తూ నిర్వహించిన ఈ ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు.

# సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల పిలుపుతో వినతిపత్రం

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట : జనవరి 16**
సంయుక్త కిసాన్ మోర్చా, వివిధ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, కార్మికులపై మరింత భారం మోపే విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.
ఇంతకుముందు 24 లేబర్ చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యుత్ సవరణ చట్టం రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే




విధంగా ఉందని, దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విత్తన బిల్లు రైతుల హక్కులను కాలరాస్తోందని, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తయారైందని విమర్శించారు. విత్తన బిల్లు, విద్యుత్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే (వి బి జి రామ్‌జీ) చట్టాన్ని రద్దు చేయాలని, ఈ చట్టంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి గాంధీజీ ఆశయాలను హత్య చేసినట్టేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
రైతులకు కనీస మద్దతు ధరను మీస్రా ఎం ఎస్ పి సి 2 ం 50 శాతం చొప్పున చట్టబద్ధంగా అమలు చేయాలని, సమగ్ర రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసే 50 సంవత్సరాలు పైబడిన రైతులకు నెలకు కనీసం పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు.
రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను ఎకరాకు రూ.7,500 చొప్పున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయానికి అనుసంధానంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు జవాజి అనిల్, మైస ఎల్లయ్య, కొత్తూరి మల్లయ్య, కట్ట కుమార్‌తో పాటు రైతులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# వానరులకు ఆహారం అందజేత..

**– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు రఫీక్**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మహమ్మద్ రఫీక్ తన కూతురు సలీనా నాజ్, కుమారుడు సిన్నన్ ముబారిక్ తో కలిసి ద్విచక్ర వాహనంపై గంభీరావుపేట చౌరస్తాకు వెళ్లి వానరులకు పండ్లు, పుట్నాలు అందజేశారు. ఈ సందర్భంగా రఫీక్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలకు సేవాదృక్పథం గురించి తెలియాలన్న ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. వానరాలకు ఆహారం దొరక్కనే పట్టణంలో తిరుతున్నాయని అలా కాకుండా మన



వంతు బాధ్యతగా ఊరి బయట ఖాళీ ప్రదేశాల్లో పండ్ల మొక్కలు నాటినట్లైతే వానరాలు పట్టణాల్లోకి రావడం తగ్గే అవకాశం ఉందన్నారు.

# ఎర్రబెల్లి సంపత్ రావు ప్రస్థానం - సేవ, సంఘర్షణ, సంఘటనల సమాహారం



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 15**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం గంగ్రపల్లి గ్రామరౌ ఈ గ్రామం నుంచి అనేక మంది సామాజిక కార్యకర్తలు, నాయకులు వెలుగులోకి వచ్చారు. అలాంటి వారిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పేరు ఎర్రబెల్లి సంపత్ రావు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి అసాధారణ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, నిరంతర ప్రజాసేవతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న నాయకుడు ఆయన.

కుటుంబ నేపథ్యం -- విలువలే పునాది
గంగ్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి లక్ష్మణరావు -- సుగుణమ్మ దంపతుల రెండవ కుమారుడిగా జన్మించిన సంపత్ రావు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను కుటుంబం నుంచే అలవర్చుకున్నారు. గ్రామీణ జీవన విధానం, రైతు కుటుంబాల కష్టాలు ఆయనను చిన్న వయసులోనే ప్రజల పట్ల బాధ్యత గల వ్యక్తిగా తీర్చిదిద్దాయి.

విద్యాభ్యాసం -- నాయకత్వానికి బీజం
సంపత్ రావు తన ప్రాథమిక విద్యను 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు తనుగుల పాఠశాలలో పూర్తి చేశారు. ఆ తరువాత 8వ, 9వ తరగతులు బిజిగిరి హైస్కూల్‌లో చదివారు.
10వ తరగతి నుంచి డిగ్రీ వరకు జమ్మికుంట డిగ్రీ కళాశాలలో చదువుతూ విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని కూడా పెంపొందించుకున్నారు.
విద్యార్థి దశలోనే ఆయనలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. సమస్యలపై స్పందించే తత్వం, సాటి విద్యార్థుల కోసం పోరాడే గుణం ఆయనను సహజ నాయకుడిగా మార్చింది.

ఆర్ ఎస్ ఎస్ -- భావజాలానికి పునాది
చదువుకునే రోజుల్లోనే ఆర్ ఎస్ ఎస్ ప్రాథమిక శిక్ష వర్గాన్ని పూర్తి చేయడం ఆయన జీవితంలో కీలక మలుపు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి లక్షణాలు ఆయన వ్యక్తిత్వంలో బలంగా నాటుకుపోయాయి. రాష్ట్రం, దేశం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్న ఆలోచన ఆయన రాజకీయ ప్రస్థానానికి దిశానిర్దేశం చేసింది.

ఏబీవీపీ -- ఉద్యమాలతో గుర్తింపు
విద్యార్థి జీవితంలోనే ఏబీవీపీ లో చురుకుగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేపట్టారు. ఫీజుల సమస్యలు, మౌలిక వసతుల కొరత, విద్యా హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ఆయన పోరాటాలు నిర్వహించారు.
ఈ దశలోనే ఆయనకు ప్రజలతో మమేకమయ్యే నైపుణ్యం అలవడింది. బీజేవైఎం -- యువత నాయకుడిగా ఎదుగుదల
2005 సంవత్సరంలో భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జమ్మికుంట మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. యువతను సంఘటితం చేయడంలో, పార్టీ భావజాలాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. బీజేపీ మండల అధ్యక్షుడిగా సుదీర్ఘ సేవ
అనంతరం ఉమ్మడి జమ్మికుంట మండల బీజేపీ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు -- మొత్తం 9 సంవత్సరాలు పనిచేయడం ఆయన రాజకీయ జీవితంలో అరుదైన ఘట్టం.
పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడం, కార్యకర్తలకు అండగా నిలవడం, ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.

రాష్ట్ర, జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు
3 సంవత్సరాలు (బి జె వై ఎం )రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా 2 సంవత్సరాలు బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా గత 5 సంవత్సరాలుగా (ప్రస్తుతం కూడా) బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈ బాధ్యతల ద్వారా జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు, ఉద్యమాలు, సమావేశాలు విజయవంతంగా నిర్వహించడంలో ఆయన ముందుంటారు.

క్రీడారంగంలో సేవ -- యువతకు దిశ
రాజకీయాలతో పాటు యువతను క్రీడల వైపు మళ్లించాలన్న ఉద్దేశంతో క్రీడారంగంలోనూ ప్రత్యేక సేవలు అందిస్తున్నారు.
ప్రస్తుతం కబడ్డీ స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు. క్రీడలు యువతను క్రమశిక్షణతో పాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతాయని ఆయన నమ్మకం.
ప్రజలతో మమేకమైన నాయకుడు సంపత్ రావు ప్రత్యేకత ఏమిటంటే -- ఆయన అందుబాటులో ఉండే నాయకుడు. ఏ సమస్య వచ్చినా నేరుగా ప్రజల మధ్య ఉండి పరిష్కారం కోసం ప్రయత్నిస్తారు. రాజకీయ లాభనష్టాలకు అతీతంగా ప్రజల బాధలను తనవిగా భావిస్తారు. యువతకు ఆదర్శం గ్రామ స్థాయి కార్యకర్త నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎదిగిన ఆయన ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకం. కష్టపడి పనిచేస్తే, సిద్ధాంతానికి కట్టుబడి ఉంటే రాజకీయాల్లోనూ మంచి గుర్తింపు సాధించవచ్చని ఆయన జీవితమే నిదర్శనం.

# రానున్నది కేసీఆర్ పాలనే...

- బీ.ఆర్.ఎస్ హాయంలోనే అనందంగా ప్రజలు
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 16:**
పదేళ్ల బీ.ఆర్.ఎస్ పాలనలోనే తెలంగాణ ప్రజలంతా అనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో తెలంగాణ రాష్ట్రం మళ్లీ అభివృద్ధికి దూరమవుతుందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పదేళ్ల కాలం పాలనలో అభివృద్ధిలో పరుగులు తీస్తే.. రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ల పాలనలోనే అభివృద్ధిలో వెనుకకు వెళ్లి పోయిందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం గోదావరిఖని చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గాలి పాటలను ఎగురవేస్తూ కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి గాలిపటాలను గాల్లోకి ఎగురవేస్తూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్రాంతి పర్వదినాన ఉత్తరాయణం లోకి సూర్యుడు ప్రవేశిస్తారని, ఆ సూర్యుడి కిరణాలు మనపై పడితే ఆరోగ్యవంతులు అవుతామని అన్నారు. సంక్రాంతి పర్వదినాన పిల్లలు, పెద్దలు అంతా గాలి పాటలను ఎగురవేస్తూ సంతోషంగా సంబరాలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంక్షేమ పథకాలను పొందుతూ సంతోషంగా ఉన్నారని కానీ నేడు కాంగ్రెస్ పాలనలో రామగుండం ప్రజలు భయంతో బతుకుతున్నారని తెలిపారు. ఇక రానున్నది మళ్ళీ బీ.ఆర్.ఎస్ పాలనేనని ప్రజలకు మంచి రోజులు వస్తాయని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా బీ.ఆర్.ఎస్ కార్పొరేటర్లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిమ్మిబాబు బుర్రి వెంకటేష్
నూతి తిరుపతి, కిరణ్ జీ, మెతుకు దేవరాజు, సట్టు శ్రీనివాస్, తిమోతి, పిల్లి రమేష్, నిమ్మరాజుల సాగర్ ఆర్శనపల్లి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, కొడి రామకృష్ణ, భానుచందర్, ఆవునూరి వెంకటేష్, కనకరాజ్, పవన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వరుస సెలవులతో భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

- సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్న ఆలయ ఈవో



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
సంక్రాంతి పర్వదినం సందర్భంగా వచ్చిన వరుస సెలవులతో వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనం కొరకు క్యూలైన్లలో వేచి ఉండి, కోడె మొక్కులు చెల్లించి స్వామివారిని దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తులు మొదటగా రాజన్నను దర్శించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. గత నాలుగైదు రోజులుగా భీమేశ్వరాలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఆలయ ఈవో రమాదేవి స్వయంగా ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, దర్శన మార్గాలు, ఇతర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్యూ లైన్లలో గానీ, ఆలయంలో గానీ, వివిధ ప్రదేశాల్లో భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.

# దుర్గా కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

» అగ్నికి ఆహుతైన కలలు
» బాధిత కుటుంబానికి విద్యోదయ విద్యాసంస్థల మానవతా చేయూత



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 16**
జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీ మరోసారి విషాదానికి వేదికైంది. 15-01-2026 గురువారం రోజున జరిగిన అకస్మాత్తు షార్ట్ సర్క్యూట్ ఘటనలో గుజ్జేటి రాజేశ్వరి -- లక్ష్మయ్య దంపతుల నివాస గృహం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల్లోనే ఇంటిని చుట్టుముట్టి కుటుంబం సంవత్సరాల పాటు కూడబెట్టుకున్న కష్టం, కలలు అన్నింటినీ బూడిద చేశాయి.
ఈ ప్రమాదంలో ఇంటిలో ఉన్న బట్టలు, మంచాలు, గృహోపకరణాలు, వంట సామాగ్రి, ధాన్యం, ముఖ్యమైన పత్రాలు పూర్తిగా కాలిపోయాయి. ఏమీ మిగలని పరిస్థితిలో బాధిత కుటుంబం రోడ్డున పడినట్లైంది. కళ్లముందే ఇల్లు కాలిపోతుంటే ఏమీ చేయలేని స్థితిలో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.
మానవత్వానికి మరో పేరు -- విద్యోదయ విద్యాసంస్థలు ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న వెంటనే విద్యోదయ విద్యాసంస్థల యజమాన్యం స్పందించి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే విద్యోదయ విద్యాసంస్థల యజమాని యేబుసి ఆర్యన్ కౌశిక్ బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.
బాధిత కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం ఐదు రోజులపాటు సరిపడే కూరగాయలు, నిత్యవసర సరుకులు, 25 కిలోల రైస్ బ్యాగు, అలాగే రూ.5,000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అగ్నిప్రమాదంతో అన్నీ కోల్పోయిన కుటుంబానికి ఈ సహాయం కొంత ఊరటనిచ్చింది.
"బాధితులకు అండగా నిలవడమే మా బాధ్యత"
ఈ సందర్భంగా యేబుసి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ, "అగ్నిప్రమాదం లాంటి విపత్తులు ఎవరికైనా ఊహించని సమయంలో వస్తాయి. ఇలాంటి సందర్భాల్లో బాధితులను ఆదుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యోదయ విద్యాసంస్థలు ఎప్పుడూ మానవతా విలువలతో ముందుకు సాగుతాయి. అవసరం ఉన్నంత వరకు ఈ కుటుంబానికి మా సహాయం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.
స్థానికుల ప్రశంసలు
విద్యోదయ విద్యాసంస్థల సేవాభావాన్ని చూసిన దుర్గా కాలనీ వాసులు, స్థానికులు యజమాన్యాన్ని అభినందించారు. కష్టకాలంలో అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా భావం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# రామగుండం లారీ అసోసియేషన్ లో లుకలుకలు

- ఇద్దరు సంఘ సభ్యుల పట్ల వివక్ష
- 11 రోజులుగా సీరియల్ కేటాయించని వైనం
- ఏకపక్ష నిర్ణయాలతో సభ్యులకు ఇబ్బందులు



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 16:**
రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘంలో లుకలుకలు నెలకొన్నాయి. శుక్రవారం సంఘంలో గొడవతో బట్టబయలైంది. సంఘ అధ్యక్షుడు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇద్దరు సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల పాల పరిమితి ముగిసిన ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదని అడిగినందుకు తమకు సీరియల్ కేటాయించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేరే ప్రాంతంలో మీరు బండ్లు పెట్టారని ఆరోపణ చేసి వాటికి భారీ జరిమానా చెల్లించాలంటూ మనోవేదనకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. మేము ఏ తప్పు చేయకున్నా భారీ జరిమానా చెల్లించాలంటూ హుకుం జారి చేశారని, మేము జరిమానా చెల్లించలేమంటే మా లారీలను వేరే ప్రాంతాలకు వెళ్లకుండా చూస్తున్నారన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిన ఎన్నికలు నిర్వహించలేదని అడిగినందుకే మమ్ములను ఇబ్బందులకు కురిచేస్తున్నారు. సంగం కాలపరిమితి ముగిసినందున జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని, మా తప్పులను అందరిముందు పెట్టాలని సూచించినా.. మాపై కక్ష్యసాధింపు చర్యలు చేపడుతున్నారని వారు వాపోయ్యారు. ఎన్నికలు నిర్వహించాలని సుమారు 400 మందికి గాను 252 మందితో సంతకాల సేకరణ చేశామని.. అందుకే మాపై కక్ష సాధింపు చేస్తున్నట్లు వారు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# క్రీడలతో నేయువతకు మానస ఉల్లాసం యువత అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి

- సొంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన
- దామరంచ ఉప సర్పంచ్ కవిత అశోక్





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 16**
యువత క్రీడా పోటీలలో పాల్గొనే యువత మానసికంగా శారీరకంగా ఎంతో ఆరోగ్యపరంగా ఉంటారని మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామ ఉపసర్పంచ్ కవిత అశోక్ ముదిరాజ్ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. దామరంచపాఠశాల ఆవరణ లో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. తన సొంత ఖర్చులతో పాఠశాల ఆవరణలో సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించాలని క్రీడలు యువకులకుమానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలో యువత క్రీడలు ఆడే విధంగా తాము అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. దామరంచ గ్రామాన్ని అభివృద్ధి పరచాలి అంటే గ్రామ ప్రజలు అందరూ తనకు సహకరిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని వారు తెలియజేశారు గ్రామంలోని ప్రధాన వీధులలో మురుకు కాలువలు సిసి రోడ్లు నిర్మించే ప్రయత్నంలోనే తాము ఉన్నామని గ్రామంలోని ఎటువంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకొస్తే సకాలంలో తన వంతు కృషి చేస్తానని ఎటువంటి అభివృద్ధి పనులలో కొద్దిగా జాతకం కలిగిన కూడా తాను అభివృద్ధి చేసే విధంగానే తమ పరిపాలన సాగిస్తానని గ్రామ ఉపసర్పంచ్ కవిత అశోక్ ముదిరాజ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు యాదగిరి, లావణ్య కృష్ణ, బిక్షపతి, నర్సారెడ్డి, పందరి, మాధవి మల్లేశం, రాజు, శ్రీశైలం గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు

» తుది దశలో మేడారంలో గద్దెల ం పునర్నిర్మాణ పనులు
» భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
» అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
» మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
» పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
» రూ. కోటితో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేసారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. 60 ఏండ్ల వయసు వారు కూడా మహిళా సంఘాలలో చేరవచ్చని వివరించారు. అర్హులైన మహిలందరూ మహిళా సంఘాల్లో చేరాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ యూనిట్లు, స్వయం ఉపాధి యూనిట్ లు, స్కూల్ యూని ఫారం కుటించే బాధ్యత కూడా అప్పగించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ లు సిరిసిల్లకే కేటాయించామని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాద్యులు మిగతా చీరలు త్వరగా ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో పంపిణి చేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే రుణ సహాయం కూడా అందిస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటి ఈశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒకే సంస్కృతి ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి సిఎంను కలుస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రెండు లక్షల రుణ మాఫీ ఇలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్నదని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలాగా స్పందించారు.

### వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్థంబాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతు న్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు_న్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. - 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.- 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. - 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ శాత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.

### ఆలయ విస్తరణ పనుల్లో పాలుపంచుకోవడం అదృష్టం

వీటీఏడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో బాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరికరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు.

- కాంగ్రెస్ పార్టీలోకి రావాలనుకునే వారికి పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తారు.
- పార్టీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్




**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 16**
కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ డిసిసి కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ద్వారా నియమితులైన నేను నేడు కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గత కొన్ని రోజులుగా నగరంలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాలపై స్పందించడం జరుగుతుందనీ,కాంగ్రెస్ పార్టీలో నియమ నిబంధనలు ఉన్నాయనీ ,
కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు అనీ ,కరీంనగర్ పట్టణంలో గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న కొన్ని సంఘటనలు నా దృష్టికి వచ్చినాయి వాటిని ఈ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా ప్రజలకు తెలియజేస్తు
కాంగ్రెస్ పార్టీలోకి ఎవరైనా రావాలనుకుంటే వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తాము వారిని స్వాగతిస్తాము ,పార్టీలోకి రావాలనుకునే వారికి పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తారు ,కాంగ్రెస్ పార్టీ యొక్క ఆలోచన, నిర్ణయాలు అధిష్టానం అనుమతితో ఏ కార్యక్రమమైనా నిర్వహించడం జరుగుతుందనీ ,టికెట్లు కేటాయింపుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ కరీంనగర్ నగరపాలక సంస్థకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బీఫాంలో టికెట్లకు విషయం సంబంధించి పెద్దలు ఒక కమిటీ వేయడం జరుగుతుందనీ ,
ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రుల అనుమతితో ఎమ్మెల్యేలు , పెద్ద నాయకులతో కమిటీ ఏర్పాటు చేసి సర్వే ప్రకారంగా వచ్చిన పేర్లను పరిశీలించి కుల, మత గెలుపు ప్రాతిపదికన అన్నిటిని పరిగణలోకి తీసుకొని టికెట్లు నిర్ణయించడం జరుగుతుందనీ ,ఎవరైనా టికెట్లు ఇస్తాము, టికెట్ మీకే వస్తుంది, టికెట్ మీకు కన్ఫర్మ్ అయింది అని ప్రకటనలు చేస్తే వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తామనీ ,కాంగ్రెస్ పార్టీలో టికెట్లు కేటాయింపు గురించి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ ప్రారంభించలేదనీ, గెలుపు గుర్రాలను ప్రకటించే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వాన్ని సమావేశపరిచి వారితో సమన్వయం చేసుకొని రాష్ట్రం , జిల్లా నాయకత్వం ఆదేశానుసారం ముఖ్య నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ టికెట్లుప్రకటించడంజరుగుతుందనీ
దీనికి విరుద్ధంగా ఎవరైనా టికెట్ మీకే వచ్చింది మీకు బిఫామ్ వస్తుంది అని ప్రకటిస్తే దాన్ని ఎవరూ నమ్మవద్దు అని,పార్టీ అధ్యక్షులు పార్టీ కండువా కప్పి స్వాగతించినప్పుడే వారు కాంగ్రెస్ పార్టీలోకివచ్చినట్లుగాభావించవలసి ఉంటుందనీ,కాంగ్రెస్ పార్టీ మన అందరిదీ, రాబోయే రోజుల్లో బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలంటే అందరూ సమిష్టిగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో
గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బోనాల శ్రీనివాస్, అహ్మద్ అలీ, మునిగంటి అనిల్, కుర్ర పోచయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ఇమ్రాన్, రోళ్ళ సతీష్, జ్యోతి రెడ్డి, కొట్టే ప్రభాకర్, వీర దేవేందర్, కొండ హరీష్, తోట అంజయ్య, దీకొండశేఖర్, పెంట శేఖర్, వసీం, రోళ్ల సతీష్ పాల్గొన్నారు.

# స్వర్ణచంద్రగిరి కి ప్రణాళికలు నారావారి పల్లె తరహాలో సుస్థిరాభివృద్ధి

- అధికారులకు సూచించిన సిఎం చంద్రబాబు

తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నారావారిప్లలెలో ప్రకటించారు. స్వర్ణనారావారిపల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వర్ణకుప్పం, నారావారిప్లలె తరహాలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణ చంద్రగిరి మండలాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇందుకు వీలుగా ప్రణాళికలను అమలు చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. చంద్రగిరి మండలంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఈ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. గత ఏడాది సంక్రాంతికి కందులవారిపల్లి, చిన్న రామాపురం, ఎ రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిప్లలె కార్యక్రమానికి ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఏడాది కాలంలోనే అన్ని ఇళ్లకూ నూటికి నూరు శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం ద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించింది. తద్వారా ప్రతి ఇంటికీ ఉచితంగానే విద్యుత్ వెలుగులు వచ్చాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ తదితర ప్రణాళికల ద్వారా వారి తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా ప్రత్యేక స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కార్యక్రమాలను కూడా సమర్ధవంతంగా అమలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రతి లబ్దిదారుడికి చేరేలా చేయటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పించారు. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. ఏడాది లోపు నిర్దేశిరచుకున్న ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# ముగిసిన మకరజ్యోతి ఉత్సవాలు

- స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారం

అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మకరజ్యోతి ఉత్సవాలు ముగిశాయి. స్థానిక ఐదు రోడ్ల కూడలి నుంచి కృష్ణ బజార్, వేంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా రథోత్సవం సాగింది. ఈసందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సినీ సంగీత దర్శకుడు కోటి, అనకాపల్లి ఎంపీ రమేష్ హాజరయ్యారు.ఆ తర్వాత ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడుకి ఆంధ్ర సారస్వత పరిషత్తు.. ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మూడో తెలుగు మహాసభల తీర్మానాల ప్రతులను అయ్యన్నపాత్రుడుకి అందజేశారు. సంగీత దర్శకుడు కోటి తన పాటలతో అలరించారు. ఈ పురస్కార ప్రదానం కార్యక్రమంలో పలువురు స్థానిక ఐఏఎస్, ఐపీఎస్‌లు, యూపీ అడిషనల్ డీఐజీ కిల్లాడ సత్యనారాయణ, సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, పరిషత్తు సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

భారతీయులకు బంగారానికి విడదీయరాని అనుబంధం ఉంది. బంగారం అంటే ఇష్టపడని భారతీయుడు ఉండడంటే అతిశయోక్తికాదు. ఏ శుభకార్యం జరిగినా కూడా బంగారు ఆభరణాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఏడాది క్రితం లక్ష రూపాయలకు దిగువన ఉన్న బంగారం ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ప్రస్తుతం స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,620 దగ్గర ట్రేడ్ అవుతోంది. గత కొద్దిరోజుల నుంచి చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు శుక్రవరాం స్వల్పంగా తగ్గాయి. బంగారం కొనాలనుకునే పేద, మధ్య తరగతి వారికి ఊరటను మాత్రం ఇవ్వడం లేదు. శుక్రవారం బంగారం ధరల విషయానికి వస్తే.. పది గ్రాముల 24, 22,18 క్యారెట్ల బంగారంపై వరుసగా రూ.220, రూ. 200, రూ.170లు తగ్గింది.

# జమ్మికుంటలో ప్రజాసేవకు మరో మైలురాయి - తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో బెంచీలు ఏర్పాటు చేసిన ఆలయ ఫౌండేషన్





**భారతీయ వెలుగు ప్రతినిది జమ్మికుంట : జనవరి 16**
ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, వారికి కనీస సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఆలయ ఫౌండేషన్ మరో ప్రజాహిత కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టింది. జమ్మికుంట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణతో పాటు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రజలు కూర్చునేందుకు అవసరమైన బెంచీలు, బల్లలను ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందింది.
ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, రైతులు, దివ్యాంగులు ఉదయం నుంచీ సాయంత్రం వరకు కార్యాలయాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉంటాయని, అటువంటి సమయంలో కూర్చునేందుకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సమస్యను గమనించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి సూచనల మేరకు, కోఆర్డినేటర్ గుణసాగర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని అమలు చేశారు.
ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు, ఆసుపత్రులు వంటి ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడమే తమ ఆశయమన్నారు. భవిష్యత్తులో కూడా తాగునీరు, నీడ, శుభ్రత, వృద్ధులకు సహాయ చర్యలు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.
తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఈ బెంచీల ఏర్పాటు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. “చిన్న విషయం అనిపించినా, ఇలాంటి సౌకర్యాలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయి” అంటూ పలువురు ప్రజలు ఆలయ ఫౌండేషన్‌ను అభినందించారు. కార్యాలయ సిబ్బంది కూడా ఫౌండేషన్ చొరవను ప్రశంసిస్తూ, ప్రజలకు సేవ చేసే సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్.ఎంపీడీఓ పద్మావతి, గర్దవార్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, సలీం, దొగ్గల భాస్కర్, ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారు ఆలయ ఫౌండేషన్ చేపట్టిన ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమం ఇతర స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు నేరుగా ఉపయోగపడే సేవలు అందించడం సమాజానికి మేలు చేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. జమ్మికుంటలో ఆలయ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందనను పొందుతూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేస్తున్నాయి.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం జనవరి 1 2026

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి




**ముత్తారం మండల తహశీల్దార్ మధుసూదన్**

భారతీయ వెలుగు న్యూస్ : జనవరి 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో ప్రాణాలు పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ముత్తారం మండల తహశీల్దార్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ.రవి కుమార్ ఆధ్వర్యంలో ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ స్టాఫ్ , ఎస్బిఐ బ్యాంక్ స్టాఫ్ , మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం.

పినపాక, జనవరి 16, భారతీయ వెలుగు న్యూస్.



రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రోడ్డు భద్రత వారోత్సవాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పినపాక మండలం ,ఐలాపురం క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని,
వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది కేవలం వాహనదారుడికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. వేగ నియంత్రణ పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాల నివారణలో కీలకమని వివరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు రోడ్డు ఇరువైపులా చూసుకొని దాటాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ నియమాలు పాటించడం అవసరమని అన్నారు. భూపాలపట్నం సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ, గ్రామస్థాయిలోనూ రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, గడ్డంపల్లి సర్పంచ్ పడిగా కృష్ణవేణి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు పోలీస్ శాఖతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, మీడియా కూడా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. నిత్యం ప్రమాదాలపై వార్తలు ప్రచురించడంతో పాటు నివారణ చర్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.

అనంతరం ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి మరణించడం అంటే ఆ కుటుంబం రోడ్డున పడ్డట్టే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు కన్నీరు పెట్టుకుంటూ తమ ఆవేదన తెలియజేశారు. తమ కుటుంబంలో జరిగిన ఘటన ఇంకా ఏ కుటుంబంలో జరగవద్దని తమ ఆవేదన ద్వారా తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని పోలీసులు వెల్లడించారు. ఈ అవగాహన సమావేశంలో స్థానిక ప్రజలు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తారు రోడ్ల రిపేర్లకు 55 లక్షల43 వేలు మంజూరు

భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 16)



ఎల్లారెడ్డిపేట మండలంలోని తారు రోడ్ల ప్యాచ్ వర్క్ ల రిపేర్లకు 55 లక్షల 43 వేలు రూపాయలు మంజూరు కావడం జరిగిందని శుక్రవారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో 17 గ్రామాలకు సంబంధించిన తారు రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందన్నారు కిషన్ దాస్ పేట నుండి కోరుట్ల పేట వరకు లక్ష రూపాయలు.కిషన్ దాస్ పేట నుండి శ్రీ రామకోటి కోరుట్లపేట వరకు 3 లక్షల 50 వేలు నారాయణపూర్ నుండి రాగట్లపల్లి వరకు 3 లక్షల 10 వేలు. వెంకటాపూర్ నుండి పోతిరెడ్డి పల్లె వరకు 6 లక్షలు పిడబ్ల్యుజి రోడ్డు నుండి అక్కపల్లి వరకు 4 లక్షలు. పోతిరెడ్డి పల్లె నుండి ధర్మారం వరకు 7 లక్షలు పిడబ్ల్యుసి రోడ్డు నుండి దుమాల వరకు 2 లక్షలు. పిడబ్ల్యుజీ రోడ్డు నుండి పదిర వరకు 1 లక్ష,50, వేలు.పిడబ్ల్యుజి రోడ్డు నుండి వయా పెద్దమ్మ వరకు లక్ష రూపాయలు అక్కపల్లి నుండి శివంగాలపల్లె వరకు 4, లక్షలు 50, వేలు తిమ్మాపూర్ వరకు 2 లక్షల 50 వేలు బాకూరు పల్లె నుండి సేవాలాల్ తండా వరకు లక్ష రూపాయలు పీడబ్ల్యుజి రోడ్డు బండలింగంపల్లి వయా పెద్దమ్మ టెంపుల్ వరకు లక్ష రూపాయలు కోరుట్ల పేట నుండి సింగారం వరకు 5 లక్షల 30 వేలు.ఎల్లారెడ్డిపేట నుండి వయా కిషన్ దాస్ పేటకు లక్ష 50 వేలు ఎల్లారెడ్డిపేట నుండి వయా పెట్రోల్ బంక్ మీదుగా కోరుట్ల పేటకు 3 లక్షల 10వేలు. బండ లింగంపల్లి నుండి నారాయణపూర్ వయా మానేరు బ్రిడ్జి 7 లక్షల 40 వేలు మంజూరయ్యాయని అన్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్ మెండె శ్రీనివాస్ నాయకులు శనిగరం బాలరాజు గుర్రాల రాజిరెడ్డి. వంగ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోయ మౌఖిక సాహిత్యం పై పరిశోధనకు దక్కిన పురస్కారం.

కరకగూడెం,జనవరి 16, భారతీయ వెలుగు న్యూస్.




పగిడిద్దరాజు వంశస్థుడు అరె అరుణ్ కుమార్ కు డాక్టర్ పట్టా ప్రకటించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం,ఆదివాసి మారుమూల ప్రాంతమైన రాయన్నపేట గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ కోయ మౌఖిక సాహిత్యం పై చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక డాక్టర్ (పిహెచ్డి) పట్టాను ప్రకటించింది. జనవరి 9 వ తారీఖున ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. డా. యం. మాంతయ్య పర్యవేక్షణలో అరుణ్ కుమార్ కోయ తెగ మౌఖిక సాహిత్యం - పరిశీలన అంశంపై పరిశోధన చేశారు. ప్రకృతి ఒడిలో సాధారణమైన వ్యక్తిగా ఆశ్రమ పాఠశాలలో అడుగుపెట్టి, విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యావంతుడుగా, చారిత్రాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ పట్టా పొందడం యువతకు ఆదర్శనియం. చదువుకోవాలనే గొప్ప సంకల్పం ఉంటే పేదరికం, ఆర్థిక పరిస్థితులు అడ్డు కాదని నిరూపించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల శ్రమ, ప్రేమ, ఆశీస్సులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ప్రోత్సాహం, సలహాలు సూచనలు, మంచి స్నేహితులు సహకారంతో గొప్ప విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాహిత్యవేత్తలు, కళాకారులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో అరైవ్ అలైవ్ క్యాంపైన్ 2026 అవగాహన సదస్సు..

మేడ్చల్ మల్కాజిగిరి
16 జనవరి, భారతీయ వెలుగు న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన “అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ సిబ్బందికి కుషాయిగూడ పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ కె. మనోహర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. డ్రైవింగ్ సమయంలో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సదస్సులో ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, శ్రీకరన్ హాస్పిటల్ డాక్టర్, కుషాయిగూడ సీఐ భాస్కర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ రామలక్ష్మణ రాజు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్. వెంకన్న, సిహెచ్. సాయిలు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా, ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు మరియు ప్రమాద బాధితులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకునేలా చేయడం ద్వారా సదస్సుకు భావోద్వేగపూరితతను తీసుకొచ్చారు. వారి మాటలు అందరిలోనూ జాగ్రత్తగా ఉండాలనే భావనను మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, రోడ్ సేఫ్టీ సిబ్బంది, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి చంద్రం ఎం ఎఫ్ వ్యాసు ఆర్టీసీ సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు పాల్గొని కార్యక్రమాన్ని

# కూరగాయల ధరల దోపిడీపై న్యాయవాది కర్నే రవి ఆగ్రహం.




మణుగూరు, జనవరి 16,భారతీయ వెలుగు న్యూస్.

మణుగూరు పట్టణంలో కూరగాయల ధరల పేరుతో షాప్ యజమానులు సామాన్య ప్రజలను దోచుకుంటున్నారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం సంక్రాంతి, కనుమ పండుగలను ఆసరాగా చేసుకుని “పాటు కొట్టు” పేరుతో కూరగాయల ధరలను విపరీతంగా పెంచారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో కిలో టమాటా రూ. 20కే లభిస్తుండగా, మణుగూరులో మాత్రం అర కిలో టమాటాను రూ. 30కు విక్రయించారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పండుగల సమయంలో ప్రజల అవసరాన్ని అవకాశంగా మలుచుకుని వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు వసూలు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇదివరకు కూడా ఇదే తరహా ధరల దోపిడీ జరగడంతో భద్రాచలం ఐటిడిఏ పీవోకు, కలెక్టరేట్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అప్పట్లో కొద్ది రోజుల పాటు నియంత్రణ కనిపించినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ “పాట కొట్టు” ఏర్పాటు చేసి అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై మణుగూరు మున్సిపల్ కమిషనర్, భద్రాచలం ఐ టి డి ఎ పిఓ, జిల్లా కలెక్టర్ వద్ద ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే వ్యాపారులు ఈ దోపిడీకి పాల్పడుతున్నారని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్యాయంపై 29-01-2026న హైదరాబాద్‌లో మణుగూరు మున్సిపల్ సంబంధిత ఉన్నతాధికారులకు సరైన గణపాఠం చెబుతామని,వెంటనే ధరల నియంత్రణ పై కఠిన చర్యలు చేపట్టి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా మొదటి డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని

16 జనవరి భారతీయ వెలుగు న్యూస్ సికింద్రాబాద్

టీజీ ఆర్టీసీ కార్మిక సోదరీ సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు
ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో 20-01-2026 రోజునాడు రాష్ట్రవ్యాప్తంగా మొదటి డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని మరియు మధ్యాహ్నం ప్రతి డిపో లో వర్క్ షాప్ లో వద్ద డివిజన్ రీసన్ జోనల్ వద్ద మీకున్న సమయంలో నిరసన తెలియజేయాలని ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చింది ఈ యొక్క పిలుపుతో కార్మికులు యొక్క విషయాన్ని అన్ని గ్రూపులలో ఫార్వర్డ్ చేస్తూ నిజంగా సమస్యలున్నాయి అనుకున్న కార్మికులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ముందుకు తీసుకుపోవాలని తెలియజేస్తున్నాను
యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క నిరసన రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత మన మీదనే ఉందని చెప్పి జేఏసీ భావిస్తుంది
ఇట్లు



సుద్దాల సురేష్
ఆర్టీసీ జేఏసీ కో కన్వీనర్
ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# సంక్రాంతి సంబరాల్లో మెట్టుగూడల వై జంక్షన్ కాలనీవాసులు...




**స్థానికుల సహకారంతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ**

**మేడ్చల్ మల్కాజిగిరి**

16 జనవరి, భారతీయ వెలుగు న్యూస్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, మెట్టుగూడ లోని వై జంక్షన్ కాలనీ వద్ద స్థానిక ప్రజలందరూ ఐక్యంగా కలిసి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపేంద్ర కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముగ్గుల పోటీలు విజయవంతంగా జరగడానికి సహకరించినకాలనీ వాసులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సూర్యకుమారి మాట్లాడుతూ, స్థానిక ప్రజల సమిష్టి సహకారంతోనేఈ కార్యక్రమం సాధ్యమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ ముగ్గుల పోటీలు విజయవంతం కావడంలోఅరుణ, పావని అందించిన ప్రోత్సాహం ఎంతో ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పండుగ సంప్రదాయాలు, ఐక్యత, సాంస్కృతిక విలువలు కాలనీలో మరింత బలపడినట్టు స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఎన్నిక ఏదైనా విజయం భారతీయ జనతా పార్టీదే



**తూర్పాటి రాజు బిజెపి పట్టణ అధ్యక్షలు**

భారతీయ వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి 16

మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి మరియు మిత్రపక్షల కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షలు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.
వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా విజయ పరంపర కొనసాగిస్తుందని రానున్న కాలంలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలు మోడీ పనితనానికి నిదర్శనం అన్నారు. తెలంగాణలో 117 మున్సిపాలిటీలు 6మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన సంక్షమానికి కచ్చితంగా పెద్దపీట వేస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షలు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు ,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,తూముల శ్రీనివాస్ ,మాజీ పట్టణ అధ్యక్షలు గంగిశెట్టి రాజు ,మరియు మాజీ కౌన్సిలర్లు పైళ్ళ వెంకటరెడ్డి, నల్ల సుమన్ ,జిల్లా పద అధికారులు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరుగు సిపిఐ భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయండి.

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 16:**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సిపిఐ బహిరంగ సభ గోడ ప్రతులు ఆవిష్కరించారు. సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ
భారత కమ్యూనిస్టు పార్టీ కి భారత గడ్డపై వందేళు పూర్తయిన సందర్భంగా, జనవరి 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉంటుందని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్నది. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తోలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ. బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజులేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో. మీరట్. వేషవర్. తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైల్లో నిర్బంధించారు. అయినప్పటికీ కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికులు. కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజులేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు. ఎన్నెన్నో త్యాగాలు. ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో. ఎన్నెన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సీపీఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సాధించుకుంది.
భూమికోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తికై నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ది ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు నిలవయ్యింది. అనేక మంది వీరులకు జన్మనిచ్చింది. ఆ స్ఫూర్తితో నే నేటికీ తెలంగాణ అంటే పోరాట గడ్డగా భాసిల్లుతున్నది. నిరోచిత పోరాటాలు చేసింది సిపిఐ ఫలితం గా పాల కులు. భూ సంస్కరణ చట్టం గరీబి హటావో. బ్యాంకుల జాతీయ కరణ లాంటి అనేక సంస్కరణలను చేయాల్సి వచ్చింది. పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మికుల సంక్షమ చట్టాలను సాధించింది భారత కమ్యూనిస్టు పార్టీ.
యూపీఏ-వన్ ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషి చేసింది అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలోని గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలు కోటి ఎకరాల భూమిపై హక్కు పొందెందుకు సిపిఐ పోరాడింది.
2014 ప్రతి కుటుంబానికి రూపాయలు 15 లక్షలు ఇస్తామని. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని. ధరలు తగ్గిస్తామని. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని. ప్రజా కర్షక నినా దాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయలేదు. దేశంలో ప్రజల మధ్య మత విద్వే షాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకున్నది. 6 దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి. బ్యాంకులు టెలికాం. గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలను సైతం ప్రైవేటుకు కట్టబెడుతున్నారు. దేశ సంపాదన అదాని. అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారు. వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్నదని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో
భయ్యా మొగిలి సిపిఐ జిల్లా సమితి సభ్యులు.
వాసాల నాగరాజు సిపిఐ తాండూర్ మండలం ఆర్గనైజర్ సెక్రటరీ.
కొడిపాక భాస్కర్ సిపిఐ అచ్చుల గ్రామ కార్యదర్శి.
దాసరి లక్ష్మ సిపిఐ తంగాళ్ళపల్లి గ్రామ కార్యదర్శి.
ఎడ్ల గోపాల్ సిపిఐ నీలాయపల్లి గ్రామ కార్యదర్శి.
మీసాల సన్యాసి సిపిఐ కిష్టంపేట సహాయ కార్యదర్శి.
పుప్పాల అశోక్. ఇందారపు పోషం. దాసరి రాజేశం. బొంతల భూమయ్య. కొండ సురేష్. గాలిశెట్టి శ్రీనివాస్. సంతోష్. రంజిత్. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం,

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16, 2026: మంచిర్యాల**





జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారులు నిర్మించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు పథకం ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం శు ద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1వ వార్డు అల్లూరినగర్‌లో 73 లక్షల 46 వేల రూపాయలు, 2వ వార్డు తిలక్‌నగర్‌లో 72 లక్షల 56 వేల రూపాయలు, 7వ వార్డులో 72 లక్షల 56 వేల రూపాయలు, 8వ వార్డు చైతన్య కాలనీలో 1 కోటి 89 లక్షల రూపాయలు, 9వ వార్డు ఆర్.ఆర్. నగర్‌లో 46 లక్షల రూపాయలు, న్యూ తిమ్మాపూర్‌లో 52 లక్షలు 50 వేల రూపాయలు, ఓల్డ్ తిమ్మాపూర్‌లో 44 లక్షల 50 వేల రూపాయలు, 12వ వార్డు గాంధీనగర్ ప్రాంతంలో 6 లక్షలు 17 వేల రూపాయలు, 13వ వార్డు ఆమ్‌నగర్ ప్రాంతంలో 6 లక్షల 17 వేల రూపాయలు, 14వ వార్డు మల్లికార్జున నగర్ ప్రాంతంలో 27 లక్షల 22 వేల రూపాయలు, 16వ వార్డు గంగా కాలనీలో 34 లక్షల 64 వేల రూపాయల అంచనా వ్యయంతో టి.యు.ఎఫ్.ఐ.డి.సి., డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., నగర అభివృద్ధి నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను ప్రణాళికబద్ధంగా వినియోగించి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం క్రింద నీటి ట్యాంకులు, ఇతర అనుబంధ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని బొంద పెట్టుడు ఖాయం

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**భారతీయ వెలుగు న్యూస్ కరీంనగర్ జనవరి 16**



కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్,బిజెపి ని ప్రజలంతా బొంద పెట్టుడు ఖాయమని తేలిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపునిచ్చారు..శుక్రవారం కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతో పాటు కరీంనగర్ కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక సంస్థపై జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి కి గట్టి బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజేందర్రావుకి అసెంబ్లీ ఇన్చార్జి నియమించడం ద్వారా నూతన ఉత్సాహం నెలకొందన్నారు.. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలి ఎస్సై క్రాంతి కుమార్

**జనవరి 16 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి**




సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక వైద్య కేంద్రం నందు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై క్రాంతి కుమార్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ........ తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు తెలియపరుచున్నది ఏమనగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు
అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో,..... హాస్పిటల్ హెడ్ నర్సులు సిస్టర్లు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవేట్ మినీ మూవీ థియేటర్ హాళ్ల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన

**భారతీయ వెలుగు న్యూస్ హుజురాబాద్ జనవరి 16**



హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రైవేట్ మినీ థియేటర్ ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అనేది ప్రజల్లోకి త్వరగా చేరువయ్యే ఒక శక్తివంతమైన మార్గం. ఈ సందర్భంగా హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించిన లఘు చిత్రాలను లేదా ప్రకటనలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులపై , హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపే వీడియోలు.సినిమా అయిపోయిన తర్వాత వాహనదారులు వెళ్లేటప్పుడు, పార్కింగ్ సిబ్బంది ద్వారా హెల్మెట్ ధరించమని సూచించడం లేదా మద్యం సేవించిన వారిని గుర్తించి హెచ్చరించడం వంటివి చేయవచ్చు.రోడ్డు భద్రతపై అవగాహన సదస్సురోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. తమ కుటుంబ, పిల్ల ల బాధ్యతను గుర్తుపెట్టుకొని జాగ్రతగా వెళ్లాలన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితా లు ఇబ్బందుల్లో పడతాయని తెలిపారు. అందరూ తప్ప నిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు.డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్ వాడొద్దు..డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి డ్రైవర్ ఫోన్ వినియోగించవద్దని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు సూచించారు. అపరిచిత డ్రైవర్లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి విద్యా ర్థులను తరలించవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# బీద మధ్యతరగతి ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి....జగిత్యాల ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్.

**భారతీయ వెలుగు న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 16)**



జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు...జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని కలవగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓ సి నీ అశ్వినీ కి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,ఎల్లారెడ్డి,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు,పట్టణనాయకులు,యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల ప్రజాబాట,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షమానికై ప్రవేశపెట్టిన గృహజ్యోతి, వ్యవసాయ రంగానికి అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని జైపూర్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో ప్రారంభించారు, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ దుర్గ మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము గృహజ్యోతి, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ లబ్ధి పొందుతున్న రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేరుతో ముద్రించిన శుభాకాంక్షలు పత్రాలను గ్రామాల వారిగా విద్యుత్ అధికారుల సమన్వయంతో ఇంటింటికి అందజేస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మనోహర్, శ్రీనివాస్, రాజ్ కుమార్ పాల్గొన్నారు

# కారుకూరి ట్రస్ట్ వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలు.





**భారతీయ వెలుగున్యూస్:దండేపెల్లి - లక్షట్టిపేట్:జనవరి 15:**

దండేపల్లి మండలంలోని కొరివిచల్మా గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కారుకూరి ట్రస్ట్ వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారుకూరి ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది కారుకూరి సురేందర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ సురేందర్ మాట్లాడుతూ... కారుకూరి ట్రస్ట్ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ నారీ మణులను ప్రత్యేకంగా అభినదించాడు.కారుకూరి ట్రస్ట్ ఎన్నో విధాలైన కార్యక్రమాలను చేసిందని, ఇకముందు కూడా ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబెర్స్, మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డు మెంబెర్స్,గ్రామ సీనియర్ సిటిజెన్ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జైపూర్ మండల బిసి జేఏసీ కార్యాలయానికి విరాళంగా కుర్చీలు అందజేత,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16:**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రం లోని బిసి జాయింట్ ఆక్షన్ కమిటీ కార్యాలయానికి తెలుగు దేశం పార్టీ జైపూర్ మండల అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ కుర్చీలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం సతీష్ మాట్లాడుతూ బీసీ ల హక్కుల కోసం పోరాటం చేసే బీసీ జేఏసీ కార్యాలయానికి తమ వంతు సహాయంగా కుర్చీలు అందజేయడం సంతోషం వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ నాయకులు సతీష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మర్త మారుతి,వేముల రవి గౌడ్,కల్కి రమేష్,ఆకుల తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

## స.హ చట్టం సెక్షన్ 6(3) బదిలీ లేఖల్లో ప్రయోగాలు చేస్తున్న పెద్దపల్లి జిల్లా పంచాయతీ శాఖ పౌర సమాచార అధికారి సీనియర్ అసిస్టెంట్ శిల్పారెడ్డి

**పోస్టల్ ఆన్లైన్ రిసిప్ట్ కు లేఖలోని తేదీలకు 10 రోజుల వ్యత్యాసం**

**30 రోజుల లోపు ముందే లేఖను పంపించినట్టుగా తేదీల మార్పు**

**ఆర్టీఐ అంటేనే పూర్తిగా నిర్లక్ష్యం అలసత్వం**

**చోద్యం చూస్తున్న అప్పిలేట్ అధికారి పెద్దపల్లి పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

భారతీయ వెలుగు న్యూస్ : జనవరి 16




ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఒక దరఖాస్తు చేస్తే అప్పుడు ఆ దరఖాస్తులోని అంశాలు ఆ కార్యాలయం పరిధిలో లేని సందర్భంలో ఆ సమాచారం కొరకు మరో పబ్లిక్ అథరిటీకి ఆర్టీఐ లోని సెక్షన్ 6(3) ప్రకారం ఆ కార్యాలయం బదిలీ చేస్తారు. ఈ ప్రక్రియను ఆర్టీఐ దరఖాస్తు వచ్చిన 5 రోజుల్లోనే బదిలీ ప్రక్రియను చేయాలి. అప్పుడే సమాచారం 30 రోజుల్లోపు వస్తుంది. అందుకే ఈ ఆర్ టి ఐ సెక్షన్ 6 (3) దరఖాస్తుల పరిగణను సులభతరం చేస్తుంది. అటువంటి సెక్షన్ ను తప్పుదోవ పట్టిస్తూ బదిలీ లేఖల్లో తేదీలను మారుస్తూ లేఖను పంపించాం అని తెలిపే విధంగా లేఖలను పంపిస్తున్న ఘనత పెద్దపల్లి జిల్లాలో జిల్లా పంచాయతీ శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ శిల్పారెడ్డి ఒక్కరికే దక్కుతుంది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ ఆర్టీఐ దరఖాస్తు సమాచారం కొరకు తేదీ 9 డిసెంబర్ 2025 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అట్టి దరఖాస్తు పై కేవలం 2 రోజుల్లోనే స్పందించిన పౌర సమాచార అధికారి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.వేణు కోరిన సమాచారం ఇప్పించడం కొరకై సెక్షన్ 6(3) ప్రకారం లేఖ.నెం.హెచ్5/2562/2025. తేదీ.11/12/2025 ను దరఖాస్తుదారుడైన బొబ్బిలి సత్యనారాయణకు , జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పౌర సమాచార అధికారికి బదిలీ చేశారు. అట్టి లేఖపై స్పందించని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పౌర సమాచార అధికారి సీనియర్ అసిస్టెంట్ శిల్పారెడ్డి స.హ. చట్టం నిబంధనలకు విరుద్ధంగా 29 రోజులకు ఆర్.సి నెం.ఎ3/3183/2025-పం.,తేదీ.29.12.2025 లను పంపించారు. లేఖలో మాత్రం తేదీ 29/12/2025 ఉంటుంది. ఎన్వలప్ కవర్ కు వెనుక వైపు అంటించిన పోస్టల్ ఆన్లైన్ రిసిప్టులో తేదీ. 8 జనవరి 2026 అని ఉంటుంది. ఇలా ఒక్కసారే కాదని పలుమార్లు ఇలానే జరుగుతుందని ఎన్నిసార్లు చెప్పిన ఆలస్యంగానే పంపిస్తున్న విషయం బయటికి రాకూడదని లేఖలో మాత్రం 30 రోజుల ముందే అని తెలుపుతూ లేఖలను పంపిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ శిల్పారెడ్డి ఆర్టీఐ దరఖాస్తులపై పూర్తిగా నిర్లక్ష్యం అలసత్వం ఆలస్యం చేస్తున్నారని ఈ విషయాన్ని అప్పిలేట్ అధికారి పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య తెలిపిన విచారణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం...-

**ఘనంగా 85వ,జయంతి వేడుకలు.**

**పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

భారతీయ వెలుగు న్యూస్, కోహెడ, జనవరి 16:



కేంద్ర మాజీ మంత్రి వర్యులు సూదిని జైపాల్ రెడ్డి 85వ, జయంతి వేడుకలు సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగానిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లాలోని మాడుగులలో 1942, జనవరి 16న జన్మించారు.18 నెలల వయసులో పోలియో కారణంగా వైకల్యానికి గురయ్యారని ఆవేదన చెందారు. జైపాల్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎ. పట్టా పొందారని తెలిపారు.

కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యాడని, ముందుగా కాంగ్రెసు పార్టీ సభ్యునిగా ఉన్నా, అత్యవసర పరిస్థితి నివ్యతిరేకిస్తూ, 1977లో జనతా పార్టీలో చేరాడని గుర్తు చేశారు. ఆ పార్టీలో 1985 నుండి 1988 వరకు జనరల్ సెక్రటరీగా వ్యవహరించారని అన్నారు.. ఈయన భారత పార్లమెంటుకు మొదటిసారిగా 1984లో మహబూబ్నగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడని వివరించారు. భారత పార్లమెంటుకు మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా 1999, 2004లలో రెండు సార్లు ఎన్నికయ్యారని వివరించారు. రాజ్యసభ సభ్యునిగా 1990, 1996 లలో రెండు సార్లు ఎన్నుకోబడ్డాడని అన్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా 1991-1992 లో ఉన్నాడని తెలిపారు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పనిచేశాడని. జైపాల్ రెడ్డి చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయని. ఇతను అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా 1998లో ఎన్నుకోబడ్డాడని కీర్తించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ప్రభావితం చేసి సోనియాగాంధీ ని ఒప్పించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసేలా కృషి చేశారని పేర్కొంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు..ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షమ సంఘం జిల్లా నాయకులు రాగులు కానుకయ్య యాదవ్,పొన్నాల బాలయ్య,వేల్పుల రాజమల్లు,ఏం పోచయ్య,పీ. భూమయ్య, ఎస్. రమేష, మల్లేశం,శంకర్ సతీష్ కుమార్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ సేవలు జిల్లా ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ హైమావతి**

భారతీయ వెలుగు న్యూస్ కోహెడ జనవరి 16: (కోహెడ ప్రసాదరావు)



ఆయుష్(ఆయుర్వేద, యునాని, హెూమియోపతి) వైద్య సేవలు జిల్లాలోని ప్రజలకు చేరువయ్యేలా పని చెయ్యాలని ఆయుష్ డాక్టర్లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.

శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలోని ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పిఎచ్ సి, సిఎచ్ సి లలో ఆయుష్ వైద్య సేవలపై మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్ట్ సమీక్ష నిర్వహించారు. ఆయుష్ కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్ట్ వెకెన్సీ లిస్ట్ తయారుచేయాలి. జిల్లాలో నిర్మించిన యోగ షెడ్లలో యోగ ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రజలకు యోగ సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో ఆయుర్వేద, యునాని, హెూమియో పతి వైద్య సేవలు వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలపాలని ఆయుష్ సేవలను విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని ఆదేశించారు. వృద్ధులకు కాళ్ళు చేతులు నొప్పులతో బాధపడే వారికి ఆయుష్ వైద్యం వైపు మళ్లిస్తే సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా నొప్పులు తగ్గుతాయని వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఓపి కౌంట్ పెంచాలని ఆసుపత్రిలో సమయవేళలు పాటించాలని పిఎచ్ సి, సిఎచ్ సి లోని మెడికల్ ఆఫీసర్ తో సమన్వయంతో వైద్యం అందించాలని తెలిపారు. ఆయుష్ కేంద్రంలో పరికరాలు, మెడిసిన్ కోసం పై అధికారులకు లెటర్ పెట్టీ తెప్పించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, హాస్టల్ లో హలోపతి డాక్టర్ లతో కలిసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. సిద్దిపేట పట్టణం లోని 50 పడకల ఆయుష్ ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ధనరాజ్, జిల్లా ఆయుష్ ప్రోగ్రామ్ మేనేజర్ భాను తేజ, జిల్లా ఆయుష్ ఇంచార్జీ అధికారి ఉమాదేవి, ఆయుష్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

భారతీయ వెలుగు న్యూస్ కోహెడ, జనవరి 16: ( కోహెడ ప్రసాదరావు)



సేఫ్ విలేజ్ కాంపెయిన్ లో భాగంగా గురువారం సాయంత్రం రహదారి భద్రత నియమాలపైన అవగాహన కల్పించడం కోసం సిద్దిపేట మండలం లోని గుండ్లచెరువు గ్రామం లో జిల్లా రవాణా శాఖ అధికారులు, సిద్దిపేట టూ టౌన్ అధికారులు సమిష్టిగా రహదారి భద్రతా నియమాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా బాలు మరియు రాజు నేతృత్వంలోని కనువిప్పు పోలీస్ కళాబృందం రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు ప్రమాదాలు జరిగిన విధమును తెలిపే వీడియో లను కూడా ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ రహదారి పక్కన గ్రామాల ప్రజలందరూ రాంగ్ రూట్లో వాహనాలు నడుపుకుంటూ రావడం చాలాసార్లు గమనించానని అలా చేయడం వల్ల రహదారి ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి కొద్దిగా దూరం అయిన సరే సరైన దారిలో వాహనాలు నడపాలని సూచించారు. గ్రామ వాసులతో రహదారి భద్రతా నియమాలను పాటిస్తామని భద్రతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసిస్టెంట్ మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెూమ్ గార్డ్ లు అష్రఫ్,వెంకటేష్ రామేశ్వర్ నరేష్ లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆర్థిక సాయం అందచేత

జనవరి 16 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నారాయణదాసు వెంకన్న తండ్రి నారాయణదాసు యాకయ్య (పెద్ద ) గారు ఇటీవల అకాల మరణం చెందాడదని తెలుసు కొని వారికీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు టైగర్ రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో.......... తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. ఉప్పుల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, బొంకూరి సుదర్శన్,సంజీవ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, బొంకూరి రవి,మల్లెపాక నాగరాజు,బొంకూరి రంజిత్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మకర సంక్రాంతి సందర్భంగా దివ్య క్షత్రం భద్రాద్రిలో వైభవంగా జరిగిన సీతారామచంద్ర స్వామివారి రథోత్సవం.

**రథస్య రాఘవం దృష్ట్వ పునర్జన్మ నవిద్య తే అని భక్తుల విశ్వాసం.**

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 16 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం





మకర సంక్రాంతి సందర్భంగా గురువారం దివ్య క్షత్రం భద్రాద్రిలో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారు ఆసీనులైన దివ్య రథన్నిరామాలయం కార్యనిర్వాహణాధికారి శ్రీ దామోదర్ రావు రథన్నిప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.

మేళ తాళాలు, వేద పండితుల, అర్చకుల మంత్రోచ్చారణలతో, భక్తుల జేజేధ్వనాలతో రథయాత్ర దివ్యంగా కొనసాగింది. జైశ్రీరామ్ జై జై సీతా రామ్ అంటూ భక్తులు రథం వెంట నడిచారు. రథయాత్రలో గ్రామస్తులు స్వామివారికి మంగళహారతులు, ఫల నైవేద్యాలు సమర్పించారు.

## బకాయిల సాధనకై 21న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**రిటైర్డ్ డీవీఎం మాజీ ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి. రాములు.**

మహేశ్వరం జనవరి 16 భారతీయ వెలుగు న్యూస్ :

బకాయిల సాధన కొరకు ఈనెల 21న జరిగే బస్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిటైర్డ్ డీవీఎం, మాజీ ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన 2017 ఏరియర్స్, గ్రాజిటీ, లీవ్ ఎన్కాష్మెంట్, డిపరెన్సులు డిసెంబర్ వరకు రావలసిన సెటిల్మెంట్లు చెల్లించే వరకు రిటైర్డ్ ఉద్యోగులు సంఘటితంగా హక్కుల సాధనకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రావాల్సిన బకాయిల సాధన కోసం ఆర్టీసీ ఉన్నతాధికారులను ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినతి పత్రాల ద్వారా హక్కులు సాధించలేకపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యోగుల హక్కుల సాధనకై జనవరి 21న బస్సు భవన్ వద్ద జరిగే కార్యక్రమాన్ని ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్మశాన వాటికలో నూతన బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాంపౌండ్ వాల్ త్వరలో మంజూరు చేయిస్తా:ఎమ్మెల్యే**



పరిగి మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు మున్నూరు కాపు,ముదిరాజ్ శ్మశాన వాటికలో నూతన బోరు పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.శ్మశాన వాటికలో నీటి సదుపాయం కల్పించడం ద్వారా అంత్యక్రియల సమయంలో ప్రజలకు కలిగే ఇబ్బందులు తొలగుతాయని అన్నారు.రెండు స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేసి త్వరలో నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రతి వర్గానికి సమాన న్యాయం,అవసరమైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు ,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గనేమోని శ్రీనివాస్ , కుడుముల వెంకటేష్, సుల్తాన్, వెంకటేష్, అక్బర్, వెంకటయ్య, అనంతరాములు, మున్నూరు కాపు సంఘ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రుకుంపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



పరిగి మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రుకుంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాలు--వార్డుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కొత్తగా నిర్మించిన ఈ సీసీ రోడ్డు ద్వారా స్థానికులకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు.ప్రతి ప్రాంతానికి సమాన అభివృద్ధి,ప్రతి సమస్యకు పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు సిద్ధాంతి పార్థసారథి పంతులు, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గనేమోని శ్రీనివాస్ ,పాలది శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏం శశికళ ఆనందం, సుల్తాన్ , అశోక్ కుమార్, నరేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131